విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | జూన్ ౧౮ వ తేది ౧౯౩౬ గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౧౨

శా. శ. ౧౮౫౮ శ్రీ ధాత సం॥ జ్యేష్ఠ బ ౧౪ గురువారము. ౧౩ అమర్దాదు ౧౩౪౫ ఫ.

పంచదార పరిశ్రమ

పి. వి. రమణారావుగారు
బి. యస్ సి. (ఆనర్సు) టెక్నాలజీ

విషయమేమి?

మన హిందూదేశములో పంచదార పరిశ్రమ నాలుగైదు వత్సరములలోపున ఎంత అభివృద్ధిలోనికివచ్చినదో చూచిన చాలమిక్కిలి ఆశ్చర్యముగ నుండును. ఈపరిశ్రమనుగూర్చి విచారించుటయు, దానికి గావలసిన సదుపాయములను పొందుపరచి వృద్ధిలోనికి తీసికొనివచ్చుటయు ఇప్పుడు మనకు ముఖ్యకర్తవ్యముగ నున్నది. ఎందుచేతనన, ఇంతవరకు కోట్లకొలది రూపాయలు మనదేశమునుండి జావా మొ...గు ఇతర దేశములకు పోవుచున్నవి. ఈ పరి... కొంచెమైనన్న దేశములోని ప్రజలందకు మంచిచెడ్డలు బోధపడవలసి ...ముగా, మనము గమనింపవల... ఈదిగువ విషయములు ...బడినవి. పం... ఆదినుండి ఏదేశమునకు చెంది... వనకు ఎట్లు వ్యాపించినది? ఎంత ...దేశములో విజృంభించినది? తరు... కారణములవల్ల క్షీణించినది? ఇప్పు...రల దానికింత ప్రాముఖ్యత, ఖ్యాతివచ్చుకు కారణమేమి? దానిని ఏ అటంకమును లేక సాగించు విధమెయ్యది? అట్లు వృద్ధిలోనికి తీసుకొనివచ్చిన పరిశ్రమవల్ల మనకువచ్చు లాభనష్టములెవ్వి? ఈ విషయములనుగురించి మనమందరము సాధ్యమైనంతవరకు తెలిసికొనవలసి యున్నది. కాన వీటినిగురించి విపులముగా కొన్ని వ్యాసములలో వ్రాయదలంచితిని. ప్రస్తుతము చెరకుపంటయొక్క చరితమును కొంత ఇచ్చట విశదీకరింతును.

జన్మస్థానము

అనాదినుండియు చెరకుపంట మన హిందూదేశమునకే చెందియున్నది. అనగా మొదట ఉత్పత్తియైనది మనదేశములోనే. ఇచ్చటినుండి ఇతరదేశములకు రానురాను వ్యాపించినది. మన హిందూదేశము వజ్రముల గనియనియందురు. ఆ వజ్రములలో చెరకుపంట యొకటని చెప్పవచ్చును. ఈపంటకు మాతృదేవత మన హిందూదేశమని చెప్పుటకు మన పురాణేతిహాసములే ప్రమాణములు. త్రిశంకు స్వర్గనిర్మాణ సందర్భమున విశ్వామిత్ర సృష్టిలోని కొన్నివస్తువు లిప్పటికిని మనలో కొందరు పరిత్యజించిరి. కాని అతని సృష్టిలో నొకటియగు చెఱకునువదలలేక పోయిరి. మధురమును గ్రోలు తేనెటీగలవలె అన్ని జాతులవారును, అన్ని దేశములవారు ఈ చెఱకును, దానినుండి తీయబడిన తియ్యని పదార్థమును ముఖ్యాహారములలో నొకదానినిగా వాడుచున్నారు. కొన్ని సంస్కృతగ్రంథములలో తేనెనుగురించియు, "శర్కర"ను గురించియు చెప్పబడియున్నది. ఈ శ"ర్కర"అను పదమే పూర్వము "చక్కెర"కు బదులు వాడబడినది.

మొదటి అధ్యాయము

సంరక్షణములకు పూర్వచరిత్ర

వ్యాప్తి

కొంతకాలమువరకు మనప్రాచీనహిందువులకుకూడ బెల్లమునువండువిధము తెలియకుండెను. కాని వారు క్రమముగా దానిని నేర్చుకొనిరి. ఈవిద్య వెంటనే ఇతరదేశములవారి నాకర్షించినది. సుమారు క్రీస్తుశకము ౪౦౦ వరకు ఇతరదేశ చరిత్రలలో ఈవిద్యనుగురించి పేర్కొనబడలేదు. చైనా, టిబెట్టులనుండి కొందరు ఈవిద్య నభ్యసించుటకై మనదేశమునకు పంపబడిరి. చైనానుండి ఈపరిశ్రమ శీఘ్రముగా జపాను, ఈస్టుఇండీసు (జావా, సుమిత్రా, బోర్నియో) మొదలగు ప్రదేశములకు వ్యాపించినది, ఇప్పుడు జావా అవిద్యలో నారితేరి మన తల దన్నుచున్నది.

ఈజిప్టు అరేబియా మొదలైన దేశములతో మనదేశమానాడు వర్తకవ్యాపారమును జరుపుచుండినది పరదేశీయ వర్తకులు మన పరిశ్రమను దొంగిలించి వారివారి దేశములలో నెలకొల్పి వారివారి బొక్కసములను నింపుకొనిరి. అచ్చటనుండి మెడిటరేనియన్ సముద్ర తీరమువంతయు ఈపరిశ్రమజయించినది. ఫ్రాన్సు, జర్మనీలు లోనైనవి అంతటితో విరమింపక ఇంగ్లాండు, అమెరికాలకు శీఘ్రముగనే దాడివెడలినది. వెస్టుఇండీసు (క్యూబా, హవాయి మొదలైన దీవులు)' ఆరితేరినవి, పెద్ద పెద్ద మెషినరీఅంతయు తయారుచేయ మొదలిడినవి. పెద్దపెద్ద ఫ్యాక్టరీలు బయలుదేరినవి అనేకవేల ఎకరములభూమి సాగుబడిలోనికివచ్చి, మలమల మాడుచున్న పనులకనేకులకు జీవనోపాధి కలిగినది. ఆదేశములన్నియు, "గుడ్డొచ్చి కూసు వెక్కిరించిన"దనుసామెతప్రకారము. మన దేశపు పరిశ్రమను నేర్చి మన దేశమునకే ఎగుమతులు చేయ మొదలిడినవి.

భారతీయ పరిశ్రమ క్షయము

ఇట్టిసమయమున, సుమారు ౧౮౦౦ వ సం॥లో యూరోపియనులు బీటురూటునుండి పంచదార చేయు విధానమును కనుగొనిరి. జర్మనీలో చాల పరిశోధన జరిగినది. వెంటనే ఈపరిశ్రమ బయలువెడలినది. దీనికిసాయము ఎప్పటికప్పుడే పరిశ్రమలకువలెయు ఇనుపసామగ్రి అంతయు తయారుఅగుచుండెను. ఇంక లోటేమి? చెరకుపరిశ్రమకు పోటీగా బీటుపరిశ్రమ సాగనారంభించినది. దీనితో మన దేశ పరిశ్రమకు చాలనష్టము వాటిల్లినది ౧౮౫౦ వ సం॥నుండి బీటుపరిశ్రమ భీకరాకృతిపొందినది ౧౯౦౦ వ సం॥నకు మనదేశపు పరిశ్రమ చాలవరకు క్షీణించినది

కాని మనదేశములో జనసంఖ్య మాత్రము పెరుగుచునే యున్నందున మనదేశపు పంచదార మనకే చాలకుండెను ఇందుచే కనిపెట్టి ఇతరదేశములు మనదేశమున కెగుమతులు చేయ మొదలిడినవి జావాపంచదారకాలమునుండి విరివిగా మనదేశమునకు వచ్చిపడుచున్నది

చక్కెర అదాయపు సుంకము

౧౯౧౪ వ సం॥ న యూరోపా మహాసంగ్రామము(World war) ప్రారంభమై ౧౯౧౮ వరకు అంతము కాలేదు ఈసంగ్రామములో పడి అనేక వర్తక వ్యాపారములు కొట్టుకొని పోయినవి అందులో ఈపంచదార పరిశ్రమయొకటి అన్నిదేశములకుకూడ ఈదెబ్బ తీవ్రముగాతగిలినది మనదేశములో జావా పంచదారదిగుమతి తగ్గనారంభించినది. బ్రిటిషు ప్రభుత్వమువారుకూడా జావాపంచదారపై సుంకమును క్రమముగా హెచ్చింపమొదలిడిరి. ఇది మనదేశపుపరిశ్రమను అభివృద్ధికి తెచ్చునుద్దేశ్యముతో గాదు, వారి బొక్కసములను నింపుకొనునుద్దేశ్యముతోనే. క్యూబా, హవాయి మొదలగు దేశములకుగూడ చాల నష్టముకలిగినది వారియెగుమతులు సాగినవికావు. అందుచే వారి స్టాకుఅంతయునిలవయుండిపోయినది. చాలకాలమువరకు వారిస్టాకును తగ్గించుకోలేక నొప్పులాడుకొనసాగిరి. ఈ సందర్భములను తెగించుటకై ఛాడ్ బొర్న్ అక్టు(Chadbourn Act)వెలువడినది. కాని అదికూడ ఏమియుచేయజాలకపోయెను.

జావా పంచదార పోటీ

౧౯౨౦ వ సం॥ నుండి మరల జావాపంచదార దిగుమతి మనదేశములో హెచ్చ నారంభించినది. మనదేశములో మొత్తము తయారగుపంచదారయు, మనదేశమునకు కావలసిన పంచదారయు పరిశీలించిచూచిన ఎంతపంచదార మనదేశములో దిగుమతి యగుచున్నది, దాని మూలమున ఎంతసొమ్ము మనదేశమునువీడి ఇతరదేశములకు పోవుచున్నదియు బాగుగ బోధపడగలదు. ఈక్రిందిపట్టిక యం. ప గాంధిగారి ("Sugar in India")భారతదేశములో చక్కెరఅను గ్రంథములోని పట్టికలలోనుండి సమకూర్పబడినది.

ఈపట్టికను చూచిన ప్రతి సంవత్సరము మనదేశమునకు పంచదార దిగుమతులవల్ల సుమారు ౨౦ మొదలు ౨౫ కోట్ల రూపాయలవరకు నష్టము వచ్చుచున్నదని తెలియును ఈడబ్బునంతయు ఇతర దేశములకు పోనీయక మనదేశములోనే నిలుపుకొనిన ఎంతమంది దిక్కులేనివారికి జీవనోపాధియగునో ఆలోచించుకొనుడు. ఇట్టి స్థితిలో ప్రజల అంపోశనయేమని చెప్పవ

౨ వ పేజి చూడుడు

సంవత్సరము	మొత్తము తయారగు పంచదార (టన్నులు)	మొత్తము కావలసిన పంచదార (టన్నులు)	దిగుమతియగు పంచదార (టన్నులు)	టన్ను పంచదార వెల (రూ)	వచ్చునష్టము (రూ)
౧౯౨౩-౨౪	౨౯౪౭౧౮	౬౭౮౦౮౧	౩౮౩౩౬౩	౪౯౬.౮	౧౯౦౫౩౧౪౧౧
౧౯౨౪-౨౫	౨౬౭౩౯౮	౮౫౯౦౫౭	౫౯౨౬౫౯	౩౯౩.౩	౨౩౨౮౧౪౯౮౭
౧౯౨౫-౨౬	౨౯౧౩౯౯	౧౦౧౧౪౮౮	౭౨౦౦౮౯	౩౩౦.౬	౨౧౮౬౨౫౦౨౦
౧౯౨౬-౨౭	౩౨౧౦౨౬	౯౯౯౩౦౭	౬౭౮౨౭౬	౩౩౧	౨౨౪౪౦౯౩౫౬
౧౯౨౭-౨౮	౩౧౯౭౩౯	౧౧౦౧౫౨౪	౭౮౧౭౮౫	౨౯౦	౨౨౬౭౧౭౬౫౦
౧౯౨౮-౨౯	౨౯౯౦౮౮	౧౧౬౪౮౦౫	౭౬౫౭౧౭	౨౭౩౫	౨౦౭౧౨౬౪౪౮
౧౯౨౯-౩౦	౩౧౦౯౧౮	౧౩౨౪౯౨౩	౧౦౧౪౦౦౫	౨౪౮.౪	౨౫౧౮౭౮౮౪౨
౧౯౩౦-౩౧	౩౫౧౬౫౦	౧౨౧౫౫౮౫	౮౬౩౯౩౫	౨౪౦	౨౦౭౩౪౪౪౦౦
౧౯౩౧-౩౨	౪౭౮౧౨౦	౯౮౨౫౪౦	౫౦౪౪౨౦	౨౮౦	౧౪౧౨౩౭౬౦౦
౧౯౩౨-౩౩	౬౫౬౦౦౦	౯౨౮౦౯౫	౨౭౨౦౯౫	౭౯౩	౭౯౭౨౩౮౩౫

ఉస్మానియా విశ్వవిద్యాలయపు

బి. ఏ. మరియు బియస్సి. పరీక్షల ఫలితములు

ఉస్మానియా విశ్వవిద్యాలయపు బి. ఏ. బి. యస్ సి. పరీక్షలలో కడతేరినవారల పేర్లు క్రింద తెలుపబడుచున్నవి. ఈ పేర్లు వారు పొందిన శ్రేణుల వరుసప్రకారము కూర్చబడినవి. ఏతరగతిలో కడతేరినదియు పేర్లప్రక్కన సంఖ్యలు తెలుపును. ఒకభాగములో మాత్రమే కడతేరినవారలు ఏభాగములో కడతేరిరో అది ప్రక్కన కుండలీకరణ చిహ్నముతో తెలుపబడినది.

సయ్యదుమహమ్మదుసాదిక్ మహమూని ౧వ, హాఫిజుషరీఫుమహమ్మదు ౨ వ, మహమ్మదు అబ్దుల్ రహిమాన్ ౨ వ. మహమ్మదుఉస్మానుఖాన్ [ఇంగ్లీషులో ఉత్తీర్ణుడు]

కళలు

యం. భూమారావు ౧ వ, సయ్యద్ అహమదు మహమ్మని ౨ వ, సయ్యద్ ఇస్హాక్ ౨ వ, గఫూరుఅహమద్ మహదూరీ ౨ వ. మహమ్మద్ సిద్దీఖ్ హుసేనుల్ ఫారూక్ ౨వ, గులాంగౌసు అన్సారీ ౩ వ. మహసనలీ ౩ వ, మిర్జాఖుదరతుల్లాబేగ్ ౨ వ. (దీనియాతులో తప్పినాడు) మహమ్మదు కరామతలీ ౨ వ. మహమ్మదు యూసుఫ్సలీం ౨ వ, సయ్యద్ అఖ్తర్ హసన్ ౨ వ, మహమ్మదు అబ్దుల్లాఖాన్ ౨ వ, మహమ్మదుఫారూక్ హుసేన్ ౨ వ, మహమ్మదుఅక్రముల్లా ౨వ, సాహెబ్ బాదమీర్ అష్రఫొద్దీన్ అలీఖాన్ ౨వ. సయ్యద్ ఇస్హాకుహుసేన్ ౨ వ, సయ్యద్ మొహినొద్దీన్ ౩ వ, అబ్దుల్ ఖాలిఖ్ ౩ వ, మహమ్మదువకీలుఅహమద్ ఫారూకి ౨ వ, మిర్జాసర్ఫరాజలీ ౨ వ, హరిహరరావు దేశపాండ్యా ౨ వ, రామచంద్ర జోషీ ౩ వ, మాధవరావు ఈశ్వరు ౨ వ, దేవీదాసరావు జోల్కార్ ౩ వ, మాధవరావు సామగ్ ౩ వ. వి. రాఘవరావు ౨ వ, యం. వెంకటేశ్వరరావు ౩ వ, సయ్యద్ మహమ్మదురజారజ్వీ ౩ వ, మహమ్మదుఅబ్దుల్ గఫార్ ౩ వ, సయ్యదుమహమ్మదుముర్తజా ౨ వ, మిరాముజ్ఫ్ఫరొద్దీన్ అహ్మదు ౨వ, సయ్యద్ మహమ్మద్ షిజాతలీ అబ్బాసు ౨వ, మహమ్మదుఅమీరు ౨వ. సయ్యదుఅబ్దుల్ లతీఫు ౨ వ, మహమ్మదుజమీల్ అహమద్ ఒట్లీ ౩ వ, సయ్యద్ ఆబిదలీ ౩ వ, మాధవరావు వాండేడ్కర్ ౩ వ, మహాదేవజానకిరాం తంపే ౨ వ, ఉమాశంకరరావు ౩ వ, సయ్యదలీమహమ్మద్ ౩ వ, ఏ. రాచోటప్ప ౩ వ, లక్ష్మీనారాయణ ఆచార్య ౩ వ. సి. వరహారిరావు ౩ వ, బి. గోపాలమల్లేశం ౨ వ, జి. యన్. బోధన్కర్ ౩ వ, వి. బి. రడ్కీకరు ౨ వ, గోపాలరావు అజస్గికర్ ౨ వ, సయ్యద్ జాసర్ హుసేన్ ౩ వ, ఖాజాఈసా అహమద్ ౨ వ. యం. రాఘవేందర్ రావు ౩వ హనుమంతరావు మాన్వికర్ దేశపాండ్యా ౩వ మహమ్మదుహైదరు ౨ వ, విరాజు లియాఖతలీ రజ్వీ ౩ వ, మిర్జాచజాఅలీబేగు ౩ వ. గోవిందరావుపూజా ౩ వ, కిష్టరాజ్ సక్సేన ౨ వ, యల్. భీమారావుబాగాబే ౨ వ, గులాంమహబూబు ౩ వ, మిర్ ఇబ్రాహింఅలీ ౩ వ, మహమ్మదుమహమూదు ౩ వ. లతీఫుహుసన్ ౩ వ, వి. కొలపాన్ ౩ వ. నారాయణప్రసాదు ౩ వ.

ప్రాత నిబంధనలు

లక్ష్మినారాయణ ఆక్షయాంకర్ ౩ వ. సయ్యద్ మొఇనొద్దీన్ షాబాజు ౩ వ. మహమ్మదుమహబుల్ ఖాసిం కొనిల్ ౩ వ, షాహర్ యార్ ౩ వ. నారాయణరావు వ, రావు ౨ వ, సదాశివరావు ౨ వ, బి. సీతారామాచారి ౩ వ, మహమ్మదు కరీంఅలీఖాన్ ౨ వ, దిగంబరరావు ౩ వ, కె. ఉమాపతిరావు ౨ వ.

ప్రైవేట్

మాణిక్యారావు టప్పు ౩వ, మహమ్మదునరహమతుల్లా ౩వ, ఐ. రామారావు ౩వ, సయ్యదు మహమ్మదలీ ౩వ,

ఈక్రిందివారలు కొన్ని గ్రూపులలో మాత్రమే ఉత్తీర్ణులైరి:—

సయ్యదు అమీనుహుసేన్ రజ్వీ, [ఎక్ట్రారీ] వ [దీనియాతులో] మహమ్మదుఖుతుబొద్దీన్ అహమదు [దీనియాతు] జయరామాపతిరావు [అఖ్లాఖియాతు] అబ్దులుసమీఅహమదు [దీనియాతు] రంగ్ పర్ శాదు [యక్ట్రారీ.] నర మోహనలాలు [ఇంగ్లీషు] దత్తాత్రయటాకులుకరు (ఇంగ్లీషు) మహమ్మదుషహాబొద్దీన్ [దీనియాతు] మహమ్మదు అబ్దులుజబ్బారు [దీనియాతు.] సయ్యదు అబ్దుల్లా [దీనియాతు] మహమ్మదుఇస్మాయిలు అలీఖాన్ ఫారూఖీ [దీనియాతు] మహమ్మదుభాపుద్దీన్ [దీనియాతు] ఖ్వాజామహమూదుఅహమదుహుసేని [ఇంగ్లీషు] మహమ్మదుఅబ్దులుసలాము [ఇంగ్లీషు.]

బీ. యస్- సి. పరీక్ష

భుజంగరావు కులకర్ణి ౧వ, మహమ్మదు ఖాదిం హుసేన్ ఖురేషీ ౧వ, సయ్యదు ఖ్వాజామహబూబుహుసేన్ ౧వ.

మహమ్మదుగౌసు మొయిద్దీన్ ౨వ, మహమ్మదునవాజుఖాను ౨వ, మహమ్మదుకలీముల్లా సిద్దీకి ౨వ, సయ్యదుమహమ్మదలీఅబ్బాసీ ౨వ. మహమ్మదు ఒహిమొద్దీన్ ౨వ, సయ్యదుజకీరొద్దీన్ నిజామి ౨వ, జి. మల్లారెడ్డి ౩ వ, కంరాజా గణపతిరావు ౨వ, అహమదు మొయిదొద్దీను ౨వ. అబ్దులువలీసిద్దీఖి ౨వ, మహమ్మదుజనీదుఅహమదు ౨వ, మహమ్మదుషాబాజుమస్వదు ౨ వ, మహమ్మదు షౌకతుల్లా ౨ వ. యం. శ్రీరంగరావు ౩వ, సయ్యదు ఫజలుల్లా ౨వ, మహమ్మదుఅబ్దులుఅలీ ౩వ, మహమ్మదు తజములుఅలీఖాన్ ఫారూఖి౩వ, చందప్ప పటేలు ౨ వ, సయ్యదు మసుదుహుసేన్ ౨ వ, మహమ్మదు ఒమరొద్దీన్ జాలసేన్ ౨వ, మహమ్మదు ఖాదిరొద్దీన్ ఖాన్ ౨వ, సయ్యదుఅహమదుకబీరు ౨వ, మహమ్మదుఅబ్దులురషీదు ౨ వ, మహమ్మదుఅహసన్ ౨వ, ఖ్వాజా మహమ్మదు నసీరుల్లా ౩ వ, సయ్యదు అబ్దులుఖదీరు ౨వ, మహమ్మదు మసువదలీఖాన్ ౩ వ.

ప్రాత నిబంధనల ప్రకారము

మహమ్మదుఖిఫాయతుఅలీ ౩ వ, మహమ్మదు షహాబొద్దీను ౩వ,

గ్రూపులలో మాత్రమే ఉత్తీర్ణులు

సయ్యదుఅలీమొహియొద్దీన్ అహమదు (దీనియాతు(బి. కిషన్ రావు అఖులాఖియాతు, మాండేరాజుమహ అఖులాఖియాతు, భుజంగరావుఅందూరుకరు [అఖులాఖియాతు] మహమ్మదుఅబ్బాసుఖాన్ [దీనియాతు] కే. రామాపతిరెడ్డి అఖులాఖియాతు] కే. రామచంద్రరావు [అఖులాఖియాతు] మీర్ ఇనాయతలీ [యఖుత్యారీ,వ,దీనియాతు] సయ్యదు మెహదీఅలీ [హాయువానియాతు] మాత్రము మహమ్మదుషరఫుద్దీన్ [యఖ్తారీ, వదీనియాతు] మీరు మహమ్మదు ఫారూఖుఅలీఖాన్ [యఖ్తారీ] మహమ్మదుఅహమ్మదొద్దీన్ హుసేన్ [యఖ్త్యారీ] గులాంనబీఉల్లాఅహమదు [అఖులాఖియాతు] మహమ్మదు అబ్దులురహిమాన్ ఖాను [హాయువానియాతు] మాత్రము మహమ్మదుఅబ్దులువాహబు [ఇంగ్లీషుమాత్రము] అహమదుఅబ్దులుఅజీజు [అంగ్రేజీ] సయ్యదుఇబ్రాహింనహ [అంగ్రేజి] మాత్రము సయ్యదు అబ్దులుబాసఇంగ్లీషు, మహమ్మదు అబ్దులుజబ్బారు ఫారూఖి [ఇంగ్లీషు] మఅరాజొద్దీన్ అహమదు (ఇంగ్లీషు) మహమ్మదుజాఫరు [ఇంగ్లీషు] సయ్యదు మూసా [ఇంగ్లీషు] మాత్రము.

పంచదార పరిశ్రమ

మొదటిపేజీ తరువాయి

చ్చును? ఈఆందోళన జనించగానే ప్రభుత్వమువారు షుగరు (చక్కెర) కమిటీ నొకదాని నేర్పరచిరి. ఈకమిటీపనియేమనిన పరిశ్రమయొక్క అప్పటి పరిస్థితులను బాగుగ విమర్శించి, దానికేయేసదుపాయములు చేసిన వృద్ధియగునో అభ్యూహ్యద్ధములను గురించి ఒక నివేదికను తయారుచేయుట. అందుల కనుకూలముగానే ౧౯౨౧ వ సం॥లో ఈకమిటీవారొక నివేదికను తయారుచేసిరి. కాని దానిని అమలులోనికి తెచ్చుటగాని, లేక తగినసహాయము పరిశ్రమకొసంగుటగాని ౧౯౩౦ వ సం॥ వరకు జరుగలేదు.

రెండవ చక్కెర కమిటీ

౧౯౩౦ వ సం॥లో పూర్తి ఇండియాకు దిగుమతియగు పంచదార ౧౦ లక్షల టన్నులదాక పెరిగినది. మరల ప్రజలలో తీవ్రమైన ఆందోళన యొకటి జనించినది. ఇప్పుడు శ్రద్ధవహింపక తప్పినదికాదు. ఇంపీరియల్ కౌన్సిలువారు మరల చక్కెరకమిటీని నియమించిరి. మరలనొక నివేదిక తయారు కాబడినది. ఈ నివేదికలో ఈపరిశ్రమను పునరుద్ధారణ చేయుటకుగాను ప్రభుత్వమువారు కొన్ని సంవత్సరములవరకు సంరక్షణ (ప్రొటెక్షను) ఇవ్వవలసినదిగా తెలియపరచిరి. ఇది అమలులోనికి తెచ్చుచు ౧౯౩౨ వ సం॥ ఏప్రిల్ నెలలో ప్రభుత్వమువారు "షుగరుకమిటీ (ప్రొటెక్షన్ అక్టు"ను ప్యాసు చేసినారు. ఈఅక్టువల్ల పరిశ్రమాభివృద్ధికి దారిదొరకినది. తిరిగి పరిశ్రమ చిలవలు, పలవలు వేయనారంభించినది. ౧౯౪౬ వ సం॥వరకు ఏ ఆటంకము లేకుండా సాగుటకు సహాయము పొందినది. ఈబాల్యదశ [మైనార్టీపీరియడు] వదలగానే, ఈపరిశ్రమ యుక్తవయస్సునకు వచ్చి తన జీవనోపాధిని తానే జూచుకొనగలదని ప్రభుత్వమువారు దలచిరి. ౧౯౩౮ సం॥ వరకు దిగుమతియగు పంచదారపై నియమింపబడిన సుంకపురేటు హండ్రెడువెయిటు ౧ కి రూ. ౭-౪-౦ [హండ్రెడువెయిటు ౧ కి ౧౧౨ పౌనులు లేక సుమారు ౫౬ శేర్లు] ఆ... లకు పన్ను తగ్గింపవలసినది లేక ... సినది—నిర్ణయించుటకు మైస్టా... కారము సగబడినది. ప్రస్తుతము ... చదారపై సుంకము [రూ. ౭-౪-౦ [Basic rate] + ౨౫ o/o Surcharge] హండ్రెడు వెయిటు ౧ కి ౯-౧-౦.

ఇంతవరకు ఈవ్యాసములో పంచదార పరిశ్రమకు ప్రభుత్వమువారు ప్రొటెక్షను ఇవ్వకపూర్వము పరిశ్రమయొక్క పరిస్థితులు తెలుపబడినవి ముందువ్యాసములో ప్రొటెక్షనువల్ల కలిగిన లాభనష్టములు వివరింపబడును

ప్రభువుగారి రాయచూరు ప్రయాణము

రైలుమార్గమున కిరువంకల పోలీసులు

ము. ఘ. వ. నిజాం ప్రభువుగారు రాయచూరుకు ౧౧ జూను ఆదివారమునాడు పోయెదరనియు, మరల ౧౪ వ జూను బుధవారమునాడు తిరిగివత్తురనియు తెలియుచున్నది. రాయచూరునకు శ్రీవారు వెళ్లినప్పుడు విద్యుచ్ఛక్తి భవనమునుగూడ పరిశీలింతురని అక్కడి కార్యనిర్వాహకులు యేర్పాట్లు మిక్కిలి చురుకుగా చేయుచున్నారు.

మరియువారు రాయచూరుకు వెళ్లునప్పుడు యినుపదారులకు యిరుప్రక్కల రక్షకభటులు ఉండునటుల ఏర్పాటు చేయుటకై జిల్లారక్షకశాఖ ఉద్యోగులకు తెలుపబడినది. రుక్మాపురం తాండూరు వికారాబాదు మొదలగు స్టేషనులలో కూడా ప్రత్యేకయేర్పాటు చేయబడుచున్నటుల తెలియుచున్నది.

పాఠశాల వార్షికోత్సవము

మోమినాబాదు: ౪ అమర్దాదు

ఇక్కడి సర్కారిపాఠశాల వార్షికోత్సవసభ మౌల్వీ మిర్జామహమ్మదు బేగు (తాలూకు మండలాధికారి)గారి అధ్యక్షతన జరిగినది. దుష్యంతాలుక్దారుగారు, తహశీలుదారు మొదలగు స్థానిక ఉద్యోగస్తులేగాక సామాన్యజనులు కూడా సభకువచ్చిరి. ఈసభలో పోటీలో గెల్చినబాలురకు బహుమతులు ఈయబడెను. ప్రధానోపాధ్యాయులవారు సంవత్సర నివేదిక, పాఠశాలయొక్క అభివృద్ధిగురించియు, బీద విద్యార్థుల సహాయమునుగురించియు ఉపన్యసించిరి.

గ్రామ సమాచారములు

విద్యాశాఖాధ్యక్షునివద్ద భువనగిరి ప్రజల మొర

[స్వ. వి.]

౧౩-౬-౩౭ శనివారము రోజున భువనగిరి ప్రజలు సుమారు ౧౦౦ మంది భువనగిరి గ్రామమందు ఉన్నతపాఠశాలస్థాపించుటకు విద్యాశాఖ కార్యదర్శివద్దను, నాజిం సాహెబువద్దను దరఖాస్తును పెట్టుకొన్నట్లు తెలియుచున్నది.

సవరణ

గోలకొండపత్రిక సంపుటము ౧౧ సం॥ ౪ జేష్ట శు॥ ౧ గురువారము పత్రికలో "వైశ్యబాలవితంతువివాహః అను శీర్షికక్రింద ప్రకటింపబడినదానిలో "వర్ణభేదములేక సహపంక్తిగ భుజించిరి" అని పొరపాటున ప్రకటింపబడినది. కావున వైశ్యుల భోజనపంక్తి వేరు, వైశ్యేతరులభోజనపంక్తి వేరుఅనిచదువప్రార్థన.

ఇట్లు

గుండా కృష్ణమూర్తి గుప్త

ఇస్లాంమత స్వీకారము

నాందేడు: అమర్దాదు ౪

సుల్తానుల్ముల్కు బహద్దరువారి పాయెగాయిలాకాలోని యిరువురు జవానులు లక్ష్మయ్య పుండరీకా అనువారలు ౩౧తేది సన్ ౧౩౪౬ ఫ, రోజు యిస్లాం మతములో చేరినటుల తెలియుచున్నది.

ఖాన్గీ పాఠశాల స్థాపనా ప్రయత్నములు

(విలేఖరి)

మూసపరం జాగీరు: ౧౭ జూలై ౧౯౩౭

ఈగ్రామములో యింతవఱకును ప్రభుత్వముచేగాని జాగీరుదారుచేగాని పాఠశాల స్థాపితము కాలేదు. బహుశా యీగ్రామము చిన్నదగుటచేతను. బాలబాలికలసంఖ్య కూడ అల్పమైయుండుటచేతను ఇట్లుపేక్షించి వుండిరి. ప్రస్తుతము గ్రామాధికారులు, పౌరులు కలసి "చందాలు చేసికొని, ఒక ఖాన్గీ పాఠశాలను నడిపించుకొనవలయు"నని. తీర్మానించుకొని, చందాపట్టిక తయారుచేసుకొనగా, నెలకు సుమారు పదకొండు రూపాయలన్నగ ఆదాయము కల్పించినది. అట్టి సేకముతో ఒక ఉపాధ్యాయుని తెప్పించుకొని ఖాన్గీపాఠశాల నడిపించుకొనవలయునని యేకగ్రీవముగా తీర్మానించుకొనిరి. దేశముఖులు శ్రీయుతులు జానకిరామారెడ్డి, నారసింహ్మారెడ్డిగార్లు ఆయిదు రూపాయలు చందానిచ్చి, రాబోవు వుపాధ్యాయునికి సంకోచములేనట్టయితే దాము వుచితభోజనముకూడ యిచ్చెదమని వాగ్దానము చేసియుండిరి. ఈవిషయములో గ్రామ పురోహితులు ః బ. శ్రీ. ఆనందాచారిగారు పట్టుదలతో పనిచేసి యం. ఆర్. చారిగారు [శంషాబాద్] తగిన సలహాలొసంగి వుపాధ్యాయుని యేర్పాటుగావించెదమని వాగ్దానమొసంగిరి.

బ్రహ్మాండమైన సుడిగాలిచే రైలు పెట్టెలు ఎగిరిపోవుట

నాందేడు ౪ అమర్దాదు

కొన్ని రోజులక్రిందట కడిగ్రసగాలి సహా సమారము దేప్రమాదమైన వర్షము కురిసెను. గాలిమహారముచే బాసరస్టేషనులో నున్న సామానుబండియొక్క కొన్ని పెట్టెలు ఎగిరిపోయినవి. పర్యాత యీపెట్టెలు గాలిచే సమీపమున యినుపదారిపద్ద యుండినటుల తెలియుచున్నది.

కలరా విజృంభణ

క్రొత్తపేట: ౧౦-౮-౧౯౩౭

ఆదిలాబాదు జిల్లాలో నిర్మలు తాలూకాలో చేరిన కోళిని, ఆనేగ్రామములో మూడునాలుగు రోజులనుండి కలరావ్యాధివలన రోజుకు ౧౦-౧౨ మంది చొప్పున చనిపోవుచున్నట్లు తెలియుచున్నది. చుట్టుప్రక్కల గ్రామములవారలు ఒక వూరినుంచి మరియొకవూరికి పోవుటకు భయపడుచున్నారు.

ఒకేసారి ముగ్గురుపిల్లలను కనుట

గద్వాల సంస్థానములోని అనంతాపురంలో పెద్ద లక్ష్మయ్యగారి ధర్మపత్నియగు చిన్నమ్మకు గత యువ సం॥ ఆశ్వయుజ శు॥ ౭ శుక్రవారము నాడు పుట్టిన ముగ్గురు బాలికలు, వరుసగా సరస్వతి లక్ష్మి, పార్వతి అని నామకరణము చేయబడినవారలై కుశలముల దిన దిన ప్రవర్ధమానలగుచున్నారని ఒకవిలేఖరి ౧౩-౬-౪౬ ఫ. తాక్ లేఖలో వ్రాయుచున్నాడు.

పర్గి తాలూకా కేంద్రమును కొండుర్గుకు మార్చుట

(విలేఖరి)

కొండుర్గు: ౭-౯-౪౫.

మహబూబునగర్ జిల్లాలో పర్గి తాలూకాలో చేరిన కొండుర్గు గ్రామము షాదునగరు రైల్వే స్టేషనునుంచి ౧౨ మైళ్ల దూరమున రోడ్డున పడమటి వైపున నున్నది. దీని జనసంఖ్య రెండు వేలపై బడియున్నది. గ్రామములో కాటుం... బజారులు పరిశుభ్రముగా లేవు. ఈ గ్రామము పూర్వకాలమున రెండు భాగములుగా భాగించబడియున్నది. ఒకటి పెద్ద కొండుర్గు, మరియొకటి చిన్నకొండుర్గు అనబడుచున్నవి. ఈ రెండు గ్రామములలో ఉద్దరు పట్వారీలు, ముగ్గురు మాలిపటేళ్లు, ముగ్గురు పోలీసుపటేళ్లున్నారు. [illegible] సమీపమున [illegible] బంగ్లా గలదు. గ్రామములో [illegible], పోలీసు [illegible] పాఠశాలలు [illegible] మరియు [illegible] గలవు. [illegible] గ్రామములో [illegible] జరుగుచున్నవి. తాలూకా కేంద్రమును పర్గినుంచి తీసి కొండుర్గునకు మార్పుచేయ నగునని వినబడుచున్నది.

పఠనాలయమును గ్రంథాలయము జేయుట

(ఒక విలేఖరి)

సూరవరం జాగీరు: ౧౬-జూన్ ౧౯౪౫.

ఈ గ్రామములో కొంతకాలము క్రిందట బ్ర. శ్రీ. నరసింహారావుగారిచే ఒక పఠనాలయము నెలకొల్పబడియుండెను. ఈ పఠనాలయమునకు ఒక గోలకొండ పత్రిక వచ్చుచుండెడిది. కాని, దానిని గ్రంథాలయముగా చేసినట్లైన, ప్రజలకు విద్యాభివృద్ధిగలుగుటకు యెక్కువ వీలు కర్గ్యములుండునను ఉద్దేశ్యముతో దేశముఖు జానకిరాంరెడ్డిగారి అధ్యక్షతక్రింద గ్రామవాసులందరు సమావేశమై తమ పఠనాలయమును శంషాబాదలోనుండు శ్రీబాలభారతీఆంధ్రభాషానిలయమునకు శాఖగా నుంచుకొనుటకు, తీర్మానించుకొని పైవిన దేశముఖు జానకి రామారెడ్డిగారిని కోశాధ్యక్షులుగాను బ్ర. శ్రీ. అనంతాచారిగారిని కార్యదర్శిగాను యెన్నుకొనిరి. బ్ర. శ్రీ. శేషాచారిగారు "ఐకమత్యము, గ్రామభోజనములను" గురించియు, బ్ర. శ్రీ. యం. ఆర్. హరిగారు "విద్యను" గురించియు, "గ్రంథాలయోద్యమమును" గురించియు "విద్యార్థుల ధర్మమును" గురించియు ఉపన్యసించిరి.

"గోలకొండపత్రిక" సంవత్సరాదిసంచిక

పత్రికామిత్రుల అభిప్రాయము

హైదరాబాదునుంచి ప్రకటించబడే "గోలకొండపత్రిక" పదకొండవ సంవత్సరాదిసంచిక మా కార్యాలయానికి చేరింది. ప్రస్తుతదేశపరిస్థితులలో పత్రికా నిర్వహణం ఎంతో కష్టసాధ్యమో, ఎంతక్లిష్టమో అందరికీ తెలిసిన విషయమే. ప్రతిరాష్ట్రంలోనూ ఎన్నో పత్రికలు తుణాలున పుట్టి గిట్టుతూవున్నవి. వాటికి కారణాలేమిటి అనే ప్రశ్నను పరిష్కరించడానికి ఇది స్థలంకాదు. ముఖ్యంగా హైదరాబాదు రాజ్యంలో కొన్ని సంవత్సరాల క్రిందట ఈ పత్రికతోపాటు మరికొన్ని వారపత్రికలు, మాసపత్రికలు ప్రచురింపబడుతూవుండేవి. అవి కారణాంతరాలచేత క్రమేణా కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ ఆమోదించదగినంతకాలం ఈ పత్రిక పది సంవత్సరాలనుంచీ క్రమంగా ప్రచురిస్తూ వున్నందుకు నిర్వాహకవర్గంవారు ప్రశంసాపాత్రులు. ఇదివరకు ఈపత్రికాసంఘము మూడు వార్షికసంచికలు ప్రకటించబడ్డవి. వీను పుస్తకాలుకూడా ప్రకటించారు. ప్రస్తుతము ప్రకటించబడ్డ ఈ సంచికలో మొత్తముమీద ౨౭ గద్యపద్యవ్యాసములున్నాయి. వాటిలో ప్రజాహితసమస్యలు, పశురక్షణము, స్త్రీ సమస్య, సాంఘికసమస్యలు, కథలు, చరిత్రముఖ్య విషయాలు.

ఆధునిక రాజకీయ వాదాలను గురించి పి. యన్. శర్మగారు వ్రాసిన వ్యాసం చిన్నదైనా విషయగర్భితమై నేడు ప్రపంచంలో ప్రచారంలోవున్న రాజకీయ సిద్ధాంతాలను గురించిన ప్రాథమికజ్ఞానాన్ని ప్రసాదించగలిగియున్నది. న్యాయవిచారణలో ఆయా ప్రాంతాలవారు వుపయోగించుకొనేజాతీయభాషయే వ్యవహారంలోవుండాలనే సిద్ధాంతాన్ని మాడపాటి హనుమంతరావుగారు చక్కగా సమర్థించారు. ఆవిషయంలో మరికొంత ఆందోళన జరగడం అవసరం. దేశముఖ్ దేశపాండ్యాల ప్రాచీన వర్తమానస్థితిగతులనుగురించిన పంగిలి వెంకటరామారెడ్డిగారి వ్యాసం బాగుంది. ఆచార్య ఖండవల్లివారి తంజావూరాంధ్ర నాయక రాజస్థానంలోని ప్రాచీనాంధ్ర కవయిత్రులను గురించిన వ్యాసం ప్రశంసనీయం. వారేకులమువారైనప్పటికీ ఆంధ్రవాఙ్మయంలో వారికున్న స్థానం ఉన్నతమే. మాల్గుజారిపద్ధతిలోని కొన్ని యిబ్బందులు ఆ నేవ్యాసం ప్రభుత్వంలో జరుగవలసిన కొన్ని సంస్కారాలు సూచింపగలుగుతూవున్నది. ప్రతాపరెడ్డిగారి హిందూశాస్త్రంలో స్త్రీ స్థానం వారివ్యయశాస్త్రకోశలాన్ని ప్రదర్శిస్తోంది. ఖాజీపేట దరగాకాసనము కొంతవరకు చరిత్రపై క్రొత్త వెలుగులు వెదజల్లుతూవుంది. పద్య వ్యాసములలో ఆచార్య రాయప్రోలువారి తెలుగు మాన్యం ఆంధ్రకవిసామ్రాట్టులకు ప్రసాదింపబడిన క్రొత్త మాన్యమే. అస్పృశ్యతను గురించి సాహిత్యమహోపాధ్యాయ శ్రీధరశాస్త్రి పాఠక్ గారి వ్యాసం తద్వ్యతిరేకులకు మంచి తెలివిడి. కథలలో "ఆమెకర్మం" అనుదానిలో పాత్రలు పరిపుష్టంకాలేదు. "నావమూర్ఖిని" అనేదానిలో ప్రవరాఖ్యునికి ధానిదసత్త్వం లేదుగాని కథ ముగింపులో పుష్టితక్కువే కాకుండా శీర్షికతో చాలా అన్వయింపజాలిలేదు. స్త్రీ జెడిపోయె సదాశ్రమా అనే వ్యాసంలో స్త్రీలలో వికాసంకలుగకుండా పురుషులుకల్పించిన నియమాలను ఆధునికస్త్రీలోకం ఎలాఅన్వయించుకుంటూందో వ్యక్తపరుస్తుంది, వ్యాసములేకాక సంచికాసంకలనంలో తత్పత్రికాపోషకులయొక్క, రాజకుటుంబముయొక్క, మరి కొందరాంధ్రప్రముఖులయొక్క చిత్రపటాలు చేర్చి దీన్ని సచిత్రంచేశారు. మరికొందరు ఆయుష్మంతులు. వర్తమానులుఆయిన నవ్యాంధ్రప్రముఖుల చిత్రపటాలుకూడా చేరిస్తే బాగుండేది. ఈసంచిక మొత్తంమీద ఆరాష్ట్రంలో కలిగి, కలుగుతూవున్న నవ్యవికాసాన్ని తెలుపుతూవుంది. ఇట్టిసంచికలే ప్రతి సంవత్సరమూ ప్రకటించి ఆరాష్ట్రీయుల ప్రతివార్షిక వికాసానికి మచ్చుముక్కలుగా సంతరించి పెట్టేభాగ్యంగలిగి చిరంజీవియై ఈ పత్రిక వర్ధిల్లాలని ఆశిస్తున్నాము. వల యిన వారు గోలకొండ పత్రికా కార్యాలయం, బజారు, హైదరాబాదుకు వ్రాయవలెను.

గమనించుడు!

భీమా కంపెనీలనుండిగాని రైల్వేకంపెనీలనుండిగాని రావలసివాటిని గూర్చి విచారించి, ఇప్పించుటకు సిద్ధముగానున్నాము- అన్ని విషయములలోను భూమానుసంబంధమైన సలహాల చెప్పగలము.

ఇతరవిశేషములనుగూర్చి ఈక్రిందివారికివ్రాసి కనుగొనవచ్చును.

దిజనరల్ క్లెయిమ్స్ బ్యూరో,

ప్యాలెస్ టాకీస్,

ఆబిడ్ రోడు, హైదరాబాద్, [దక్కన్]

చందాదారులకు వెల ౧-౦-౦ } గోలకొండ కవులసంచిక { ఇతరులకు రు. ౨-౦-౦

మోతీమహల్ దురంతవిశేషములు

౧౧ మంది స్త్రీలు, ముగ్గురు శిశువులు, మరణించుట

గత ఆదివారమురాత్రి మోతీమహల్ టాకీసులో జరిగిన భయంకర విపత్తునుగూర్చి సోమవారమునాడు రాత్రి ప్రభుత్వ ప్రకటనశాఖవారు ఈక్రింది కమ్యూనిక్కును జారీచేసినారు:—

"సుల్తాన్‌బజారులో కొంతకాలము నుండియు వుంటున్న మోతీమహల్ టాకీసులో గత రాత్రి సుమారు ౯½గంటలకు అగ్నిప్రమాదము. ప్రత్యక్షముగ చూచినవారలు మొదట దబ్బుమను ధ్వనిని వినినట్లును, తర్వాత మంటలు పైకెగయుచుండ చూచినట్లును, ఆమంటలచే బిల్డింగులో యలెక్ట్రికు కేబిలింగుపాడవును, చెక్కల నిర్మాణ మంతయు నిప్పంటుకొనెననియు చెప్పుచున్నారు. వెంటనే ఫైర్‌బ్రిగేడు (నిప్పు చల్లార్చు యంత్రము) పిలిపించబడి కొద్దిసేపటిలో వచ్చెను. నిప్పులేచిన ౧౫ నిమిషములలో అక్కడయుండిన జనమంతయు ఆభవనమును విడిచివెళ్ళెనని మొదట తలచబడెను. అర్ధగంటలో మంటలు విజృంభించకుండ అణచబడెను, కాని రాత్రి ౧౧½ల వరకు నిప్పుపూర్తిగా చల్లార్చబడుటకు సాధ్యము కాలేదు. తర్వాత కూలిన భవనభాగమంతయు త్రవ్వి ఎత్తిజూడగా కొన్నిశవములు కనపడెను: ఉదయమువేళకు కూలినభాగమంతయు నేలనుండి త్రవ్వియెత్తివేయబడగా మొత్తము ౧౪ మంది మరణించినట్లు తేలెను. వారలలో ౧౧మంది స్త్రీలు, ఇద్దరు పసిపిల్లలు ఒక చంటిబిడ్డ. శరీరములు మొదటచూడగనే గుర్తుపట్టుటకు సాధ్యముకానంత కాలిపోవుటచే సొమ్ములు మున్నగు చిహ్నములచే ఎవరిశరీరములో వారల బంధువులు వచ్చి ఆశవములను గుర్తించగలిగిరి. ఇంతకష్టమైనది. అందుచే ఈకమ్యూనిక్కు జారీచేయబడునప్పటికి ఒక్కశరీరము మాత్రమే గుర్తుపట్టబడకయుండెను. నిప్పులేవగానే స్త్రీలు పైన జెనానా భాగమున తమస్థానములను వదలి భయముతో గ్యాలరీకొరకు పరుగెత్తియుందురనితోచుచున్నది. మెట్లనుండి క్రిందికి దిగివచ్చినవారలు వెంటనే ప్రమాదమును తప్పించుకొనిరి. నిప్పులేచుటకు కారణము యెలెక్ట్రికు వైరులో "షార్టుసర్క్యూటు" కారణమైయుండునని ఊహ. నిప్పు కారణమునుగురించి వివరముగా తెలియుటకు యలెక్ట్రిసిటీశాఖయొక్క అధ్యక్షు[illegible]డినారు.

ఈ మహాభయంకర విపత్తుజరిగినపోటికి ఉదయము అందరికంటె ముందు పోయినవారలలో మహాఘనతవహించిన నిజాం ప్రభువుగారు ఒకరు. వారితర్వాత ప్రధానమంత్రియగు హిజ్ యక్సలెన్సీ మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారును, తక్కిన మంత్రివర్గ సభ్యులును పోయిచూచిరి. మహాఘనతవహించిన ప్రభువుగారి ఆజ్ఞప్రకారము ఈరోజు సినిమాలన్నియు పరిశీలించబడినవి. వాటిలో ప్రజలసంరక్షణకు తగినఏర్పాట్లులేనివి మూడు మూసివేయించబడినవి. నగరరక్షకశాఖాధికారి (కొత్వాలు సాహెబ్), మునిసిపల్ కమిషనర్, యలెక్ట్రిసిటీశాఖ అధ్యక్షుడు—వీరలు యిందుకై నియోజించబడిరి. ఈలోగా మ.ఘ.వ. నిజాంగారిప్రభుత్వమువారు ఒకదిట్టమైనకమిషను (ఉపసంఘము) ఈదురంతమునుగూర్చి సంపూర్ణ వివరములన్నిటిని విచారించుటకై ఆజ్ఞనొసగినారు. ఆకమిషను సభ్యులపేర్లు మున్ముందు ప్రకటించబడును. ఆకమిషనుపని పూర్తిజేసిన వెంటనే దాని విచారణ ఫలితాంశములు ప్రజలకు తెలియజేయ బడును."

సోమవారము సాయంకాలమువరకు ఎవరిబంధువులశవములను వారలువచ్చి ఎత్తుకొనిపోయిరి. చనిపోయినవారలలో చాలమంది గొప్పగొప్ప ఇండ్లవారగుటచే, శవముల కంటుకొనియుండు విలువగల నగలు మున్నగువాటిని,యితర విలువగల వస్తువులను అపహరించకుండ కాపాడుటకై పోలీసువారలు దురంతము జరిగినరాత్రియు, మరునాటి సోమవారమంతయు మాత్రమేగాక, మంగళవారమంతయు కూడ కాపలాయుండిరి. ఈటాకీ భవనము రోడ్డు నానుకొనియుండెను. రోడ్డుపై సోమవారమునాడంతయు వాలుగైదువేల జనము గుమిగూడియుండెను. కాని పోలీసువారు ఎవరినిగాని లోపలికి పోనీయలేదు. దురంతములో తమ బంధువులను పోగొట్టుకొనినవారలను మాత్రమే లోపలికి పోనిచ్చుచుండిరి. ఇట్లు సోమవారము సాయంకాలము వరకు శవములను పూడికనుండి తీసివేయుట పూర్తియయ్యెను. అన్ని శవములను ఎవరివివారలు ఎత్తుకొని పోయినతర్వాత ఒక్కశవము మాత్రము మిగిలియుండెను. అప్పుడు గోలకొండపత్రికయొక్క విలేఖరి పోలీసువారలను విచారించగా ఈక్రిందివారలు మరణించినట్లు తెలిసెను:—

౧. నవాబ్ ఇమ్‌దాద్‌జంగ్ బహదర్ గారి కుమార్తె; ౨. నవాబ్ ఇమద్‌జంగ్ బహదర్ గారి కోడలు; ౩. షాహ్జాబేగం, వయస్సు ౩౫, మొజూరాబాదుతాలూకాదారులగుమీర్జా మహమ్మద్ మెహిదీగారి భార్య; ౪. డాక్టర్ మాల్కర్ గారి సోదరి లక్ష్మీబాయి అంబేకర్; ౫. ఈసామియాబజారులో భాస్కర్ రావు దేవిడ్ గారి భార్య రాచెల్ అను ౫౫ ఏండ్లస్త్రీ; ౬. కందస్వామిబాగు వాస్తవ్యురాలగు ౩౫ ఏండ్ల వయస్సుగల ప్రేమబాయి అయ్యన్న; ౭. ఈసామియాబజారు వాస్తవ్యులగు శంకర్ రావు కొరేకల్ గారి తల్లియగు సుందరాబాయి, వయస్సు ౫౫ ఏండ్లు; పై శంకర్ రావు కొరేకల్ గారి భార్యయగు కాశీబాయి, వయస్సు ౨౩ ఏండ్లు; ౯. అదే శంకర్ రావు కొరేకల్ గారి సోదరియగు గంగాబాయి, వయస్సు ౧౬ ఏండ్లు; ౧౦. కుట్టిగుడలో నుండు అబ్దుల్ రావూఫు గారి ఏడాదిశిశువు మహమ్మదీ అబ్దుల్ మజీబ్; ౧౧. దర్గా దుర్కోశ, అబ్దుల్లాగారి భార్య అమీర్‌బీ, వయస్సు ౧౭ ఏండ్లు; ౧౨. ౩ ఏండ్ల శిశువు మహబూబ్‌బీ; ౧౩. పెద్దన్న అనువతని భార్య వీరమ్మ, వయస్సు ౪౨ ఏండ్లు.

ఇక గుర్తుపట్టబడక మిగిలియుండిన శవము [illegible] లోని [illegible] జనుపప్రేక సం[illegible]. [illegible] కాలి ముద్దవలె [illegible] ఎవరివో [illegible] శవములను వా[illegible] సంబంధించినవారలు వచ్చి తీసికొనిపోయినట్లును ప్రత్యేకముగ చూచిన ఒకరు చెప్పుచున్నారు. ప్రాదేశికులో [illegible] వచ్చియుండును అనుకొని [illegible] కొందరు చెప్పుచున్నారు. మరికొందరు మరణించియుండకపోవచ్చునని అనుమానము. ఎవరిబంధువులు [illegible] మోతీమహల్ టాకీసుకు ఆటచూచుటకుపోయి తిరిగి ఇంటికిరాకుండ పత్తాలేకుండ పోయియుందురో, వారలు క్రమముగా పోలీసులకుగాని పత్రికలకుగాని తెలియజేసినచేగాని తెలియదు.

ఎట్లు ప్రమాదము పుట్టెను?

ఇంతటిఘోర ప్రమాదము ఎట్లు ఉత్పన్నమయ్యెనో, ఆవివరము సరిగా ఇంకను తెలియుటలేదు. కొందరు వైరింగు సరిగాలేక దానిలో లోపము చేత నిగినదనుచున్నారు. ఇక జనులలో నుండు వదంతులు ఇంకను చాలవింతగా నున్నవి. ఎవరో ఒక పెద్దమనిషితాని ఒకటును,లేదులేదు ఒక యువతిఅని యింకొకరును దీనికి కారకులని కొందరనుచున్నారు. ఏమనగా ఆతడో, ఆమెయో అర్పని ఒక సిగరెట్టును క్రింద పడవేయుటలో ఈప్రమాదము జరిగెనట. ఇది ఏమాత్రము నమ్మరానిదిగా నున్నది. కొందరు ఆరోజు (గత ఆదివారము) మధ్యాహ్నము ఆటచూచినవారు ఫిలిమును అనేకసారులు, కాలుటచే, కోయవలసి వచ్చెననియు తెరమీదగూడ బొమ్మసరిగా పడలేదనియు అనుచున్నారు. ఈప్రకారము ముందు ఏదోప్రమాదము రానున్నదని సూచనకనబడినను ఫిలిం ఆపరేటరుగాని ఎవరుగాని శ్రద్ధవహించి యుండనందున ప్రమాదము తప్పదనుచున్నారు. కాని యలెక్ట్రిసిటీ శాఖయొక్క అధ్యక్షులగు ఆరంస్ట్రాంగ్ గారు యలెక్ట్రిక్ వైరింగు లోలోపమే ఈదురంతమునకు కారణమని తలచినారు. ఫిలిం ఆపరేటరుకు ఈలోపము కనపడెననియు కొందరనుచున్నారు. అయితే అతడు ఇంతప్రమాదము రాబోవునాఅని అశ్రద్ధ జూపియుండవచ్చునని వారలనుచున్నారు. అసలు ఫిలిముకే నిప్పంటుకొని మంట పుండినట్లు చెప్పుచున్నారు. ఫిలింవెలుతురు ప్రసారము పోవుచుండుమార్గము గల భాగము దాని నానుకొనియుండు నిర్మాణము అంతయు కొయ్యసామాను అయియుండుటచేతనే కాలిపోయెననుచున్నారు. అదృష్టవశమైన ఆటకు రామచంద్రనాయక్, బారట్లా గారి భార్య మాలతీబాయిగారు పోయియుండిరి. ఆమె తప్పించుకొని ఇంటికివచ్చి స్త్రీలుండిన భాగములో ఒక యలెక్ట్రిక్ వైరుఫ్యూజు కాలిపోయి. పైన అదరిఅదరి అందులోనుండి నిప్పులరవలేచినట్లును ఆస్త్రీలు ఉండిన డాబాభాగమంతయు కొయ్య నిర్మాణమగుటచే వెంటనే ఆనిప్పు దానికి అంటుకొనినట్లును—చెప్పినదట. పైభాగమున యలెక్ట్రిక్ వైరు పాడవునను నిప్పురవ్వలు లేచెనని కొందరనుచున్నారు. పైగా యలెక్ట్రిక్ పంకాలన్నియు ఆడుచుండుటచే గాలి వీచుచుండుటవలన నిప్పునకు గాలిచేరి మంటలను వేగముగ వ్యాపించజేసెనని అనుచున్నారు. ఎప్పుడు ఏవిధముగా దురంతసూచన ఆరంభమయ్యెననుదియు వదంతిపై ఆధారపడి చెప్పవలసినదేగాని ప్రభుత్వమువారు నియోజించిన కమిటీ విచారణ పూర్తియగువరకు నిజము తేలజాలదు. ౬ గంటలకు ప్రారంభమైన ఆట పూర్తియగుటకు కొన్ని నిమిషములకు ముందు ఫిలిం ఆపరేటరుకు షాకుకొట్టెనట. ఆతడు అదిరిపడి థియేటరులోనికి చూచునప్పటికి బొనుండు కేబినుకు కొంతదూరములో మంటలు కనబడెనట ఇంకకొందరు. మొదటఫిలిమే కర్యాగసంబంధమైనదగుటచే,అక్కడఏదోయలెక్ట్రిక్ సంబంధమైన ప్రమాదముచే కాలెననియు ఆకాలినదానిని వెంటనే కత్తిరించుటకు ఆలస్యము జరిగియుండవచ్చుననియు అందుచే ఫిలిమంతయుకాలి ఆకొయ్యకేబినుకు, దానినంటుకొని

౬ వ పేజీ చూడుడు

విలేఖకులకు ప్రకటన

౧. "గ్రామాధికారుల దండగములు" అను చెర్వు మాధవరం వార్తలో వార్తగా విలువ గలది లేదుగావున అది ప్రకటించబడదు.

౨. "పెండ్లికొమారుడు" అను శీర్షికగల పద్యములు ప్రకటించబడవు.

గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ జ్యేష్ఠ బ॥౧౮

గురువారము

మోతీమహాలు దురంతము

హాయిగా టాకీలననుభవించుచుండిన నగరవాసులను గత ఆదివారము రాత్రి జరిగిన మోతీమహాలుదురంతము దిగ్భ్రాంతుల జేసినది. ఈమూడు రోజులనుండియు నగరములో ఎక్కడజూచినను మోతీమహాలు దురంతపు ముచ్చటలే విశేషము. పాడుదైవము ఈవిషమ పరీక్షకుశిశువులను, చంటిబిడ్డలను, స్త్రీలను—అందులో కష్టములలో మెదిగినఅనుభవములేని జనానాస్త్రీలను—నిలువబెట్టుట ఈదురంతమును మరింతసంతాపకరముగావించినది. తమవశమున నున్నంతవరకు, స్త్రీలు ఈ విషమ పరీక్షయందు చూపించిన సమయస్ఫూర్తిలేకయుండినచో అంతమంది పురుషులును వారలకు సహాయము చేయగలిగి యుండెడివారలుగారు.

ఇపుడు జనులమనస్సులను కలవరపెట్టుచున్న ప్రశ్నఏమన, ఈదురంతమునకు నిజమైన కారణమేమి? ఆ అగ్నిఫైరుబ్రిగేడుకు లొంగునంతలోఅతివేగముగా అంతబీభత్సము నెట్లుజేసెను? ఇట్టి ఉపద్రవముయొక్క ప్రథమసూచన కనుపడగనే దానినణచి జనులు ఉపద్రవములో బడకుండ తప్పించుకొనునట్లు చేయు ఉపాయములులేకుండెనా? ఏదో గొప్ప భూకంపమో, ఒకనదియొక్క మహాప్రవాహమో, లేక గొప్ప తుపానో ఐనచో—ఆప్రకృతిమహాశక్తి విజృంభణము మానవులశక్తికి సులువుగా లొంగునదికాదుగాన, ఏమిచేయగలము అని జనులనుకొందురు. కాని టాకీభవనము, అందలివిద్యుచ్ఛక్తిఏర్పాట్లు—ఇవన్నియు మానవనిర్మితములై, విద్యుచ్ఛక్తి ఉపయోగములోఆకస్మికోపద్రవములకుగల అవకాశములు మానవునిచే గ్రహించబడినవై యున్నపుడు జనులు ఆవిధముగ యేమిచేయగలమను నిర్విణ్ణతకు లోబడరు. ఇపుడు జరిగిన ఉపద్రవమునకు ఎవరినిగాని బాధ్యులనుజేయక ఊరకుండరుగాని, అసలు నిజమైనకారణము, అట్టికారణముల నిరంకుశ విజృంభణకు మరియొకసారి అవకాశమీయకుండుటకు గానుచేసికొనగల కట్టుదిట్టములు తెలుపబడిననేగాని వారలకు ఊరట కలుగజాలదు. మరునాడే ప్రభుత్వమువారు ఒక ఉపసంఘము జరిగిన దురంతమునకు సంబంధించిన వివరములనన్నిటిని విచారించి కనుగొని, అవివరములను జనులకు తెలుపుటకై చేసినఆజ్ఞ యీ ప్రజాభిప్రాయమునకు అనుగుణముగనున్నది.

పోయిన ప్రాణములు మరలరావు. కాని ఈదురంతమువంటివి భవిష్యత్తులో సంభవించకుండ గట్టిఏర్పాట్లుచేయుటకు ప్రస్తుతము జరిగినదురంతమును గూర్చి సంపూర్ణమైన విచారణఅవసరము. ఉపద్రవము జరిగిన మరునాడు మ.ఘ.వ. ప్రభువుగారుఅదిజరిగినచోటికి పోయిచూచి, అట్టిఉపద్రవ సమయములో జనులు వేగముగ తప్పించుకొనిపోవుటకు తగినఏర్పాట్లులేకుండ నుంచినందుకును, ప్రమాదసూచనలను ముందుగా గమనించక అజాగ్రత్తగ నున్నందుకును, అగ్ని లేచినపుడు వెంటనే దానినిచల్లార్చుటకుతగిన సాధనములను సిద్ధముగ నుంచుకొననందుకును చాలమనసునొచ్చుకొనుటలోను, వెంటనే తక్కిన టాకీభవనములను పరీక్షించి సురక్షితములు కానివాటిని మూతవేయించుటకు అజ్ఞనిచ్చుటలోను, అంతేగాక ఇకముందు మంచి కట్టుదిట్టములుచేసి సురక్షితములైన టాకీభవనములకే లైసెన్సులనీయదగునని ఆజ్ఞాపించుటలోను రాజశబ్దమునకు తగినట్లు ప్రవర్తించిరి. ప్రభుత్వమువారిచే నియుక్తమైన ఉపసంఘువిచారణ పూర్తియైనతర్వాత దానిఫలితాంశములనుబట్టి, టాకీభవనములలో మరలనిటువంటి ప్రమాదములు జరుగకుండుటకై ఎట్టిఏర్పాట్లుచేయుట అవసరమో నిబంధించి, ఆనిబంధనల ననుసరించుటాకీభవనములకే లైసెన్సుల నిచ్చునట్లుశాసనముచేయదగును. ఆశాసనముప్రకారము ఆనిబంధనలన్నియు అమలుజరుగుచున్నది లేనిది పరిశీలించుచుండు విషయమునను ప్రభుత్వమువారు గట్టిఏర్పాటుచేయదగును. ఎట్లైనను టాకీభవనములకు లైసెన్సుల నిచ్చుటకుముందు ప్రభుత్వమువారు పూర్వముకంటె కఠినతరములైన షరతులనుపెట్టుట అవసరమగును. మనుష్యుల ప్రాణనష్టములకంటె ఈక్రొత్త అవసరముంచే టాకీభవన యజమానులలాభమునకు తగులు ఖర్చు దుర్భరతరముకాదు. తుదకు ఆ ఖర్చును టాకీలు చూడబోవు ప్రజలే కదా భరించునది.

హైద్రాబాదు విమానాశయమును పెంచుట

హైద్రాబాదు విమానాశయ(Aerodrome)ము ఇపుడు 33 ఎకరముల ౯ గుంటలున్నది. దానిని ఇంకను ౫౦ ఎకరముల ౩౦ గుంటలు పెంచదలచుచున్నారు.

యువరాజుగారి రాక

వన యువరాజగు అజంజా బహదరుగారు మైసూరునుండి జూను నెల అఖరుకు హైద్రాబాదు చేరుకొందురని తెలియుచున్నది.

మోతీమహల్ దురంత విశేషములు

[అయిదవ పేజి తరువాయి]

యుండు కొయ్యనిర్మాణమునకు నిప్పంటుకొనియుండవచ్చుననియు అనుచున్నారు. పైగా కొందరు ఫిలిం అపరేటరు చేతులు కాలిపోవునప్పటికి "ఏమిట్రో ఇంకా నాచేతిలో లేదట్రో అందరులేచి పరిగెత్తవచ్చునట్రో" అని మంటలు వ్యాపించకముందే అందరికీ అరచి హెచ్చరిక చేసెననియు, కాని ఆజనుల అరపులలో ఆతనికేకలు ఎవరికిని వినబడలేదనియు అనుచున్నారు. అయితే ఇంతకుముందే చెప్పినట్లు, ప్రభుత్వమువారిచే నియుక్తమైన ఉపసంఘము ఇదమిత్థమని తేల్చునంతవరకు సరియైనకారణమును చెప్పుట సాధ్యముకాదు.

విచారణ సంఘము

ప్రభుత్వమువారు ౧. నవాబ్ రహమత్ యార్ జంగ్ బహదర్ (నగరరక్షక శాఖాధికారి) యస్, టి. హాలిన్సు (జిల్లారక్షక శాఖాధికారి), ౩. నవాబు జైన్ యార్ జంగ్ బహదర్ (హైద్రాబాదు పురపాలక సంఘాధికారి)—వీరలు సభ్యులుగానుండు ఉపసంఘమును వివరములను విచారించి నివేదించుటకై నియోజించినట్లు తెలియుచున్నది.

అల్లకల్లోలము

ఫిలిము అపరేటరు కేబిను కొయ్యతో చేయబడినది, దాని నానుకొనియుండు స్త్రీలస్థలము [దాబా] కొయ్యదికనుక అది మండనారంభించగనే స్త్రీలు గోలపెట్టసాగిరి. అక్కడినుండి స్త్రీలుత్వరగా క్రిందికిదిగివచ్చు మార్గముకూడ ఇరుకైనదగుటచే అందరును వెంటనే ప్రమాదము తప్పించుకొని రాలేకపోయిరి. పైగా దీపములు ఆర్పబడియుండినవట. క్రింద కూర్చుండిన పురుషులందరు పైమంటలనుచూచి వెంటనే బైటపడిరి. పైన తమ స్త్రీలుండినవారలు వారలను క్రిందికి తీసికొనువచ్చుటకై పైకిపోయిరిగాని అందరు అట్లు చేయజాలకపోయిరి; అంతలోనే మంటలతో పైకొయ్యభాగము చాలవరకు కాలిపోవుటచే ఆమంటలలో తమ ప్రాణము లెక్కడపోవునోయని మగవారలు పైకిపోవుటకు జంకిరి. కొందరుస్త్రీలు వయసుమీరినవారలగుటచే త్వరగా అత్రొక్కిడిలో క్రిందికి దిగలేకపోయిరి. కొందరు మంటలలోబడి చచ్చుటకంటె క్రిందికిదూకినచో గాయములతో మాత్రము తప్పించుకొందుమను ఆశతో క్రింద దూకిరి. ఈలోగా ఈ అల్లకల్లోలము తెలిసివచ్చిన చుట్టుప్రక్కలవారలందరును కొందరినైనను సంరక్షించు గల్గుదుమేమోనను ఆశతో పైనుండి దూకుచుండిన స్త్రీలను పట్టుకొనజొచ్చిరి. ఉపాయజ్ఞులును బల్లలను నిలువబెట్టి వాటిసహాయమున స్త్రీలను క్రిందికిదిగునట్లు చేసిరి. రామచంద్రనాయక్‌గారి భార్య మాలతీబాయితో ఒకశిశువును ఆమెఅత్తయు ఉండెనట. మొదట శిశువును నిలువబెట్టిన బల్లమీదుగా క్రిందికి జారవిడిచెనట. ఇంతలో బల్లకును నిప్పంటుకొనుటచే దానిని నిలువబెట్టినవాడు ఆత్మప్రాణరక్షణకై వెళ్లిపోగా మాలతీబాయిగారు క్రిందికి పైనుండి దూకవలసివచ్చెనట. ఒక స్త్రీయైనచో చీరవిప్పి పైనుంచి క్రిందికివ్రేలాడవేసి దానినిపట్టుకొని క్రిందికి పాకెనట. ఆచీర కాలనంతవరకు మరికొందరుస్త్రీలు దాని సహాయముతో క్రిందపడిపోయిరి.

మంటలు

౨౫ నిమిషములలో థియేటరునంతయు మంటలు చుట్టివేసెనట, మంటలు ౧౫౦—౨౦౦ అడుగులఎత్తుకు లేచెనట. హుసేన్‌సాగర్ చెరువుకట్టమీదికిని, సికింద్రాబాదు స్టేషనుమీదికిని అమంటలు కనుపించుచుండెనట.

పోలీసులు

ఈలోగా పోలీసులువచ్చి ప్రాణములను కాపాడుటకు అన్నిప్రయత్నములను చేసిరి. బహుశా నిప్పు ౯ గం. ౨౫ ని. లకు అంటుకొనియుండవచ్చును. తర్వాత ౨౦ నిమిషములలో ఫైరుబ్రిగేడువచ్చెను. సికింద్రాబాదు ఫైరుయింజనుకూడవచ్చెను. కానిఈలోగా మోతీమహాలులో జరిగేనష్టము జరుగుటచే, తుదకు ఈయంత్రములు చేయగలిగినది మంటలనుఇతర ప్రదేశములకువ్యాపించకుండజేయుటమాత్రమే.

రస్తాలలో జనులు

ఒకచిత్రమేమనగా, ఈప్రమాదము యలెక్ట్రిక్ లైటువైరులో పుట్టినదికాబట్టి అట్టి వైరులు అంతటను ఉన్నవికాబట్టి ఈఅగ్నిప్రమాదము అంతటికి ప్రాకునసుభయముతో ఆమోతీమహాలుకు చుట్టుప్రక్కలనుండు కొందరిండ్లవారలు తమయింటి సామానులు మున్నగువాటితో వచ్చి ఆరాత్రిఅంతయు రస్తాలలో గడిపిరి. మోతీమహాల్ ప్రక్కనేయుండు రాయల్‌టాకీవారు లైట్లన్నియుబందుచేసి ఫైర్‌యింజను కూడ సిద్ధముగ తెప్పించియుంచుకొనెనట,

౬ గురు శిశువులు కాపాడబడుట

పైనుంచి తల్లులు శిశువుల ప్రాణరక్షణకై అదుర్దాతో తాము కాలబోవుచున్నను ముందుగా తమ శిశువులను క్రిందికిపడవేయగా క్రిందవారు పట్టుకొనిరి. అట్లు ౬ గురు శిశువులు రక్షించబడి సుల్తానుబజారు పోలీసు నాకాలో అప్పగించబడిరి. అక్కడినుండి వారివారిండ్లకు చేరుకొనిరి. పైనుంచి క్రిందపడినస్త్రీలను గుడ్డలుకప్పి గాయములమాన్పుటకై ఆస్పత్రికిపంపిరి.

దొంగలు

కొందరుదొంగలు ఈ అల్లకల్లోలములో బైటపడి గతిలేకయుండిన స్త్రీలను ఆటంకపరచి సొమ్ములు దోచుకొనుటకు యత్నించిరని "బులెటిను" పత్రికవిలేఖరి తెల్పినాడు. అయితేత్వరలో పోలీసువారలు వచ్చినతర్వాత ఇట్టివి జరుగకుండనే కాబోలు బంధువులను పోగొట్టుకొని ఏడ్చుచున్న వారినితప్ప మరెవరినిగాని లోపలికి పోనీయరైరి. ఒకప్పుడు గుంపును అపుటకు లాఠీలబెదరింపుకూడ చేయవలసినంత త్రొక్కిడి ఏర్పడెనట.

గాయపడిన వారలు

ఉస్మానియా ఆసుపత్రిలోను రెసిడెన్సీ ఆసుపత్రిలోను ఎవరుగాని ఈసందర్భమున గాయపడినవారలు చేర్చుకొనబడినట్లు చెప్పబడలేదుగాని, సుమారు ౫౫ మందికి గాయములు తగిలియుండవచ్చునని "బులెటిను" ... తెలియుచున్నది.

ప్రభువుగారి రాక

మరునాడుదయము ప్రభువుగా... చి చాలా దుఃఖపడిరట. ప్రమాదవ... డు జనులు వెంటనే తప్పించుకొనుట... ర్గములు చేయబడనందుకై చాలకోపప... మీద పక్కా ఏర్పాటులుచేసినసినిమాహా... లకేగాని లైసెన్సు లీయకూడదని నగరరక్షక శాఖాధికారిని, పురపాలక సంఘాధికారిని ఆజ్ఞాపించెనట. వైరింగుచూచి చాల ప్రమాదకరముగనున్నట్లు తలచిరట. ఆ ఉదయమే యలెక్ట్రికు శాఖాధికారియు వచ్చిచూచి ఆదేఅభిప్రాయ మిచ్చెనట. మ. ఘ. వ. ప్రభువుగారి ఆజ్ఞప్రకారము పరిశీలనపై క్షేమమైనఏర్పాట్లు లేనివను దోషముచే బందుచేయబడిన టాకీహాసులు—రాయలు, మినర్వా, సెంట్రలు టాకీహవుసులని తెలియుచున్నది. ప్రభువుగారు వచ్చిన తర్వాత అప్పుడే మంత్రివర్గ సమావేశము ముగించి ప్రధానమంత్రియగు మహారాజా సర్ కిషను ప్రసాదు బహదరుగారును, సర్ అక్బరు హైదరి, ఫుల్కడ్ జంగు, హాలిన్సు మున్నగు అధికారులు వచ్చిచూచిరి, తర్వాత రాయలు టాకీలో వైరింగుపరీక్షించిరి, మధ్యాహ్నము ఇతరటాకీలలో వైరింగుచూచిరట.

ముందు ఏర్పాటులు

ముందుకు యలెక్ట్రికువైర్లను గోడలలో పాదిగియుంచునట్లు నిబంధింతురనియు, ప్రతి టాకీహవుసును అప్పుడప్పుడు పరిశీలించుటకు ప్రభుత్వపక్షమున ఒకపరిశీలనాధికారిని నియోజింతురనియు అనుకొనబడుచున్నది. ఏమైనను శ్రీప్రభువుగారు ముందొక ఫర్మాను నిత్తురనియు అనుకొనబడుచున్నది.

ముగింపు

రెండవరోజు ఉదయము చుట్టు ప్రక్కల దుకాణములు భయమువల్ల తెరవలేదు. మొత్తానికి ఈ జూను ౧౮ అదివారము చిరకాలము జ్ఞాపక ముంచుకొనబడగలదు.

ఉస్మానియా విద్యాపీఠము

ఇంటర్మీడియేటు పరీక్షలలో కృతార్థులు

దీనియాతు

సయ్యదుసాహబుద్దీన్ యొవాలహీ ౩ వ, సయ్యదుకుతుబుద్దీన్ హుసేని ౨ వ. అహమ్మదు యూసుఫుద్దీన్ అరబీకిన్యాతులో సయ్యదు మొహియొద్దీన్ అరబీకిన్యాతులో మీరాహస్సన్ బాబలీ ఇంగ్లీషులో ప్రథమశ్రేణిమున ఇంగ్లీషులో మహమ్మదుయూజాహోష్మీ ఇంగ్లీషులో సయ్యదుజహూరుద్దీన్ యదాయిలాహా ఇంగ్లీషులో

జామెడుస్మానియా

అబ్దుసుదుఅబ్దుల్ జాక్ ౩ వ, అబ్దుల్ కైరు సిద్ధిఖి ౩ వ, మహమ్మదుఅబ్దుల్ హాఫిజుద్దీన్ ౩వ, మహమ్మదుఅబ్దుల్ ఖాదరు ౩ వ. సయ్యదుజమీరుల హాసను ౩ వ. మహమ్మదు అబ్దుల్ ఖీదు ౩ వ, వహీదుల్లాఖాం ౨ వ. అహమదు షరీనవీజు౩ వ, సయ్యదుఫజలుల్లా ౨ వ. మహమ్మదుఅబ్దులజీజసిద్ధిఖి ౩ వ, మహమ్మదుకమాలొద్దీన్ అనసరు ౩ వ, సాజిఅబ్దుల్ దియ్యా ౩ వ, మహమ్మదుఫతేవనీమ్ఖాం ౨ వ. అల్లాయార్ ఖాం ౨ వ, మహమ్మదురియాజుల్ హసేన్ ఖురేషీ ౩ వ, మహమ్మదుజలాలొద్దీన్ జాఫరీ ౩ వ, గులాంగౌస్ ఖాం ౩ వ, సయ్యదుజియాఉల్ హఖ్ ౨ వ, మహమ్మదుకరుముద్దీన్ ౩ వ, ఖాజా అబ్దుల్ గఫూరు ౩ వ, మహమ్మద్ హుజ్జమా ౩వ, మహమ్మదుఅబ్దులతీఫుఖాం ౩ వ. మిర్జాషీజాఅలీబేగ్ ౨ వ, పి. కిషన్ రావు ౨ వ. మాధవరావు కోరింపదకర్ ౨ వ, యం. (శేంరాజ్ మాధరు ౩ వ. యం, చెన్నారెడ్డి ౨ వ. శంకర్రావు ఫూజార్ ౨వ, కిషన్ నారాయణవా (గ్ ౨ వ, నరసింహారెడ్డి ౨ వ, పి. (శీనివాసరావు ౨ వ. సదాశివరావు ౨ వ. సురవరం వెంకటరెడ్డి ౩, అమృతనారాయణ ౨ వ, సయ్యదు యూసుఫొద్దీన్ ౨ వ. గులాంగౌస్ ౩ వ, మహబలీఖాం ౩ వ.మహమ్మదుహమీదొద్దీన్ ౨ వ, మహమ్మదుహసజ్జమాఖాం ౩ వ. సయ్యదు నిజాముద్దీన్ అహమదు ౩ వ మహమ్మదుజకీయొద్దీన్ ౩ వ, మహమ్మదుముర్తజాఅలీఖాంఖాన్ ౨ వ, డి. వెంకటేశ్వర్లు ౩ వ, తుకారాంరావు. ౩ వ, యస్. గోపాలన్ ౨ వ, నాగభూషణం ౩, శంకరయ్య ౩ వ, దేవీదాసరావు ... నాధరావు వాల్వీకర్ ౩ వ,

ఉస్మానియా యూనివర్సిటీ

వివిధపాతవిద్యార్థులు

... మహమ్మదుజమొద్దీన్ ఖాంసజాని ౩ వ, ... ఫజలులీశెదీ ౩ వ, అర్ సింగు ౩ వ, ... మహమ్మదు సర్ఫరాజహుసేన్ ఖాం ౩ వ, సయ్యదు కిఫాయతుల్లా ౩ వ,

సిటీఇంటర్మీడియేటుకాలేజీవిద్యార్థులు

సయ్యదుసబ్బుల్లాఖ ౩ వ, అఫ్జలుఅహమదు ౨ వ, మహమ్మదుఅసదుల్లాసఈదు ౨ వ, మహమూదుహసనొద్దీన్ ౨ వ, మహమ్మదుఅబ్దుల్రశీదు ౨ వ, సయ్యదుమహమ్మదుహుసేన్ ౨ వ, డి. గోపాలరెడ్డి ౨ వ, ఈరన్నా ౩ వ, టి. గంగాధరరావు. ౩ వ, కె. రంగరావు ౩ వ, విఠల్ చారి సంగన్నా ౩ వ, రంగయ్య ౨ వ, నారాయణచార్యులు ౨ వ, బసప్పా ౩ వ, భోగేంద్రరావు మతానిక్ మిరదకర్ పాటిల ౨ వ, యల్. వెంకటరెడ్డి ౩ వ.

పైకాలేజీయొక్క పాతవిద్యార్థులు

మిర్జాఖాసింబేగు ౩ వ, యస్. బి, రాంరావు ౩ వ,

ఔరంగాబాదుకాలేజీ ఇంటర్మీడియేటు విద్యార్థులు

సయ్యదుఅనవారు ౨ వ, అబ్దుల్మకొరం మహమ్మదు మొహియొద్దీన్ ౩ వ, రామేజన్నం శేషావు ౨ వ, గణపతిమాధరావు ౩ వ, విశ్వనాథదివమలా రావు దుష్మాటకర్ ౨ వ,

పైకాలేజీ పాతవిద్యార్థులు

నాయెమోహనరాయ అప్పా ౩ వ,

వరంగల్ ఇంటర్మీడియేటుకాలేజీ విద్యార్థులు

సయ్యదు గయాసొద్దీన్ ఖాదరీ ౩ వ, మహమదు ఫజియొద్దీన్ అహమదు ౩ వ, అహమదు బేగు ౩ వ, మహమ్మదు మిరాజుల్ హఖ్ ౩ వ. సర్దారలీ ౩ వ, యం. రామయ్య ౨ వ, కె. వీర

రప్ప ౨ వ, బి. వెంకటరాంరావు ౨ వ, కె. రాంరెడ్డి ౨ వ, డి. (శీనివాసరావు ౩ వ. ఎం. వెంకటస్వామి ౩ వ, యం. రమణారెడ్డి. రాజ ఇం దవారాయణ అస్థాన ౨ వ, పి. గణేశసింగు ౨ వ, జె వరసింహం ౩ వ,

పైకాలేజీ పాతవిద్యార్థులు

పుట్లూల వెంకటలక్ష్మారావు ౩ వ, వెంకటరాంనర్సింహారావు ౩ వ,

గుల్బర్గా ఇంటర్మీడియేటు కాలేజీ విద్యార్థులు

మహమ్మదుముర్తజా ౩ వ. సయ్యదుఅబ్దుల్ హమీదుహుసేని ౨ వ. కె. బసవన్నా ౨ వ, రామకిషన్ భూస్లే ౩ వ, విష్ణు ౩ వ, (శీనివాస్ ౩ వ, వరహరదత్తాత్రిరావు కొండికర్ ౩ వ,

పైకాలేజీ విద్యార్థినులు

జహానారున్నిసా బేగం ౨ వ. డాస్ లీలావతీ దత్ ౩ వ, కిషన్ బాయి ౩ వ. కారదాబాయి రాజన్న ౩ వ, ఉమ్మతుల్హఫీజ బేగం ౩ వ,

పాతవిద్యార్థినులు

ఇసలాయిట్ ౨ వ,

ఉస్మానియా సైన్సు ఉమీదువార్లు

సయ్యదు రషీదుల్ హసన్ ౩ వ, మహమ్మదుషంసొద్దీన్ ౩ వ, సయ్యదుజహీరొద్దీన్ ౩ వ మిర్జా బురహానొద్దీన్ తైమోరీ ౨ వ, మహమ్మదు అలీమహజర్ ౩ వ, ఖమరుజ్జమా ౨ వ, రషీదు దహమదు ౩ వ,సయ్యదు షేకీరమహమదు ౨వ, సయ్యదు అబ్బాసేహుసేన్ నఖ్వీ ౨ వ. సారాజుజ్జమా మీరు మొయినొద్దీన్ అలీఖాను ౩వ. మహమ్మదుఅబ్దుల్ రషీదు సిద్ధిఖి౩వ. మీర్ మహబూబులీ ౩వ, మహమ్మదుతాహర్ ౩ వ, సయ్యదు మహమ్మదు వాజిదలీఖాన్ ౨ వ, శై దరియాకిష్ణయ్య ౨వ, శంకర్ మోహన్ లాల మాథుర్ ౩వ, మహమ్మదు జహీరొద్దీన్ అన్సారీ ౩వ, మిర్జాఅర్ ఫావదలీబేగు ౩వ, అహమదు సిద్దికి ౩వ, మీర్ అంజదలీఖాన్ ౩వ, అహమదుషేక్ ౩వ, సయ్యదుఅహమదుసెహీ ౩ వ. బి రామువాల్ కిషన్ ౩వ, మహమ్మదు షంషొద్దీన్ ౩వ, సయ్యదు అబ్దుల్ అజీజ బియాబానీ ౩వ, మహమ్మదుగౌసుషరీఫు ౩వ,మహమదు మొహియొద్దీన్ ౩వ, సయ్యదుమహమ్మదుహుసేన్ రజ్వీ ౩వ, రియాసతలీమిర్జా ౩ వ, జె, వెంకటుబి, అప్పావధాని ౩వ, బి. నరసింహరావు ౩ వ, నారాయణరావు ౩వ, శాలాపర్వాదు శకలు ౩వ, పి. (శీనివాసురావు ౩వ, ఉప్పాస్వామిరేడ్ పాంజే ౩వ, రామచంద్రనాయక౩వ, రత్నకాలాషహెరాల్లీ ౩వ, శేషీదాసురావు మద్దులకరు ౨ వ,రాఘవేంద్రచార్య ౨వ, వెంకటేశ్వరరావు మతికె ౨వ, కిషన్ రావు ౩వ.

ఉస్మానియా యూనివర్సిటీ పాతవిద్యార్థులు

మహమ్మదుగౌసొద్దీన్ ౩వ, సయ్యదు గయ్యాసొద్దీన్ ఖాదిరీ ౩వ, మహమూదుయెజాని ౩ వ, మహమ్మదుఅబ్దులలతీఫు ౩ వ, ఖాజీమహమదు అబ్దులకరీం ౩వ. నరసింహాచారి ౩వ. గోవిందుగోపాలు నరలలకరు ౩వ, యం. నర్సప్ప ౨వ యం వి. సుబ్బారావు ౩వ,

సిటీ ఇంటర్మీడియేటు కాలేజు

మహమ్మదుజమాలొద్దీన్ ౩ వ, మహమ్మదుఖాసింఖురేషీ ౩వ, సయ్యదుమన్వర ౨వ, అహమ్మదు అబ్దులమజీదుఖాను ౩వ. అహమదు యస్. అబ్దుల్లా ౩వ, సయ్యదు మహమదుముఖ్ తారు ౩వ, హయతుల్లాఖాయి ౨వ, ఫజలుఅలీ ౨వ, మహమ్మదు కయారొద్దీను ౨వ, అహమదు మొహియొద్దీను అన్సారీ ౨వ, మహమదుషజ్జరొద్దీను ౨వ, సయ్యదుసుహమ్మదసుకూ ౨వ, సయ్యదుఅబూహహామూదు ౨ వ. అబ్దులలతీఫ్ ౨ వ! మహమ్మదుఅబ్దులు అజీజ ౨వ, అబ్దులువయ

మజేదు ౩ వ, గులాంమొహియొద్దీను ఖాను ౨వ, మహమ్మదుయూసుఫొద్దీను ౨వ, లక్ష్మయ్య ౩వ, వి. శ్రీనివాసు ౨వ, సయ్యదు అహమదు ౩వ, సయ్యదుఅబ్దులరహీం ఖ్వాజా మొయినొద్దీను ౩వ, బి. వెంకట నరహరి ౨ వ, విఠ్ఠలపంతరేళదేశపాండ్యా ౩వ,...... భగవంతరావు ౩వ, (శీధరరావు దేశపాండ్యా ౩వ, దత్తాత్రేయరావు ౨వ. బి. (శీనివాసురావు ౨ వ.

ఇంటర్మీడియేటు సిటీకాలేజు పాత విద్యార్థులు

సయ్యదుఅబూసరూర్ అలీ ౩వ, మహమదుఅబ్బాసుఅలీమొహిమదు ౩వ, సుహమదుఅబ్దుల్ హసానీ ౩వ, మీరు సరవాజాలీఖాను ౩వ. అబ్దులఅహమదుజిలానీ ౩వ, మహమ్మదు వలీ ఉమదుసిద్దికి ౩వ మహమ్మదుఅబ్దుల్ ఖాదరలీఖాను ౩వ. మిర్జాఅజాంబేగు ౩ వ, మహమ్మదుఅజీజుల్లా ౩వ, సయ్యదుఇస్మాయిలు ౩వ, సయ్యదుఅబ్బాసు జైదీ ౩వ, కె. (పభూసింగు ౩వ,

ఇంటర్మీడియేటుకాలేజు; ఔరంగాబాదు

మహమదుఅబ్దులుకరీం సిద్దికి ౨వ, ౩ వ, సయ్యదుజహీరొద్దీన్ ౨వ, సయ్యదు ఖాజులు హసన్ ౨వ, మహమ్మదుఅలీఫొద్దీను ౩వ,ఖాజా మొయినొద్దీన్ అహమదుసిద్దికి ౩ వ, గులాంరసూలుఖాన్ ౨వ, సయ్యదుఅబ్బాసలీ ౩వ, మహమ్మదు ఖాజాంఫొద్దీనుసిద్దికి ౨వ, మిర్జామహమ్మదుబేగు ౩వ, మహమ్మదు ఖుద్రతుల్లాఖాన్ ౨వ, సయ్యదుమహమదు ఫజలురహిమానుజాఫరీ ౨ వ, మహమ్మదుఅబ్దులుఖాదరు అంబేరీ౩వ, మహమ్మదు నూరులహసను ఫారూఖి ౩ వ, మహమ్మదు హసాలా ౩వ, మహమ్మదుఅబ్దులుహమీదు సిద్దికి ౩ వ, మహమ్మదు అబ్దులుకాదరు ఖురేషీ ౩వ, మహమ్మదుఖసీయుల్లా ౩వ, సీతారాంబాబు ఈకరు ౩వ, సీతారాం పాటిల్ ౩వ, మాణిక్యరావు గావద్కరు ౩వ, వెంకటరావు ౩వ, కోళివాఘు గంగారాం బల్వంతు ౩వ. నారాయణరావు దేశపాండ్యా ౩వ, ఉత్తంరావు ౩వ, రఘునాథుకర ౩వ, గోవిందరావు జోడాదికరు ౩వ, కిషనరావు వాజుదేకరు ౩వ, రామచంద్రరావుదేశపాండ్యా ౩వ, భాలుచందరు కొలేకరు ౨వ, మాధవరావు వంబూరుకరు

ఇంటర్మీడియేటుకాలేజు ఔరంగాబాదు పూర్వ విద్యార్థులు

షేఖఅక్రాము షేక్ సిద్దికి ౩వ. మనోహరుబక్షీ ౩వ, మాధవుకోలే ౩వ, శ్యామరావు పటేల్ దేశపాండ్యా ౩వ,

ఇంటర్మీడియేటుకాలేజు వరంగల్

మహమ్మదుఅబ్దులుఅలీ ఖాను ౩వ, సయ్యదు సుల్తాను మొయియొద్దీను ఖాదిరీ ౩వ, సయ్యదు మంజూరుఅలంలీను ౩వ, మహమదు అబ్దులకరీంఅసరు ౩వ, సయ్యదుఅజీజులహఖ్ నఖ్వీ ౩వ, పయ్యదురజాహుసేన్ ౩ వ, రాఘవేంద్ర జోగారావు దేశపాండ్యా ౩వ.

వి. రఘుపతిరావు ౩వ, బి.జె. శీనా ౩వ, అర్. విశ్వనాథరావు ౩ వ, బి. వెంకటేశ్వరరావు ౨వ,

పాతవిద్యార్థులు

౧౭౬౨౦ మహమ్మదు అబ్దుల్ సలాం అఖ్తర్ ౩వ, ౧౬౮౮ జి. ఆర్. నర్సయ్యా ౩వ,

ఇంటర్ మీడియేటుకాలేజి, గుల్బర్గా

అబ్దుల్ రహీం ౩వ, మహమ్మదు అబ్దుల్ హాకీహబు ౩వ, ఖాజీ మహమ్మదు అబ్దులమదు ౨వ, షేఖు మహిబూబుఅలీ ౨వ, మీరుము సఫాలీ అక్బర్ ౩ వ, గోవిందరావు ౩ వ, వామనరావు ౩వ, జి. యస్. హరిమోహగన్నాటు ౩వ,

పాతవిద్యార్థులు

టి. బస్వంతరావు ఎల్గండకర్ ౩వ,

స్త్రీలు

హామీదుల్ హసీను ౨ వ, కఫీయా బేగం ౨వ, ౧౦౨౬ సిలాతి ౨ వ,

ఖానగి

మహిబూబున్నిసా ౩ వ, కరీమున్నిసా బేగం ౨వ.

ఖానగి

గంకర్ సింగ్ నిహాల్ ౩వ, (శీనివాస్ థుకారాం పురోహితు ౨వ,

సైన్సుగూపులో కృతార్థులైనవారు

అబ్దుల్ రహీము ఫారూఖిన్నిసా [ఇంగ్లీషు దీనియాతు] ఖాజా ఖమరొద్దీను [ఎఖ్త్యారి దీనియాతు] మహమ్మదు మొయినుద్దీను [ఎఖ్త్యారి, దీనియాతు] జహీరుద్దీను అహమదు సిద్దిఖి [ఎఖ్త్యారి, దీనియాతు] సుజానున్నిసా మహమ్మదు [ఎఖ్త్యారి] ఖాజా ఫరీదుద్దీను [ఎఖ్త్యారి] గులాం జైనులాబుద్దీను [ఇంగ్లీషు, అఖులాఖియాతు] మొహమ్మదుదాయు [అఖు ల్యారి, అఖులాఖియాతు,] సయ్యదుఅహమదు [ఎఖ్త్యారీ] రామచంద్ర [ఇంగ్లీషు, అఖులాఖియాతు]

ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రాతవిద్యార్థులు

మహమ్మదు నఫీసుద్దీను [యెఖ్త్యారిమాత్రము] మహమ్మదు అహమదు [యెఖ్త్యారిమాత్రము] మహబూబుఖాను [ఇంగ్లీషుమాత్రము] మాధవరావు [యెఖ్త్యారిమాత్రము] సయ్యదుఖాదిరి [యెఖ్త్యారిమాత్రము] అబ్దుల్ హమీదు [యెఖ్త్యారిమాత్రము] సాంబశివు [ఇంగ్లీషు మాత్రము] సయ్యదు నియామతుల్లా [యెఖ్త్యారి.[అఖులాఖియాతు]

సిటీ ఇంటర్మీడియేటుకాలేజి విద్యార్థులు

సయ్యదు మహమ్మదు మహమూదు కాజిమి (యెఖ్త్యారి మాత్రము) మహమ్మద్అలీ [యెఖ్త్యారి, దీనియాతు] సయ్యదు నజీరలి [ఇంగ్లీషు, దీనియాతు]

సిటీఇంటర్మీడియేటుకాలేజి పాతవిద్యార్థులు

మహమ్మదుఉస్మాయిల్ [ఇంగ్లీషుమాత్రము] సయ్యదు మహమ్మదు మెహెది (ఇంగ్లీషుమాత్రము) ...... సూర్యనారాయణసింగ్ [యెఖ్త్యారిమాత్రము]వామన్ నారాయణ్ రావు దమోత్కర్ (యెఖ్త్యారిమాత్రము)

ఔరంగాబాద ఇంటర్మీడియేటుకాలేజి

దత్తాత్రేయ [ఇంగ్లీషు, అఖులాఖియాతు] ఉత్తంరావు దేశపాండ్యా [ఇంగ్లీషు. అఖులాఖియాతు]

వరంగలు

జే. రామకిషన్ రావు [ఇంగ్లీషు,అఖులాఖియాతు] జి. నర్సయ్య [అఖులాఖియాతుమాత్రము] సాయన్ రాఘవులు [ఇంగ్లీషు, అఖులాఖియాతు]

గుల్బర్గాఇంటర్మీడియేటుకాలేజి

మహమ్మదు మొయినుద్దీనుఖాను [ఇంగ్లీషుమాత్రము] ఖాజి గేరామ్మదు [ఇంగ్లీషుమాత్రము]

బజారు ధరలు దడువెరామనగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౧౩౬౫-౧౩౬౯ఫ. అమిర్దాదు

	పల్లా ౹౯	ప. ఆ. వ
జబ్బ గోధుమలు	„	౧౫-౧౭
గోధుమ పిల్లెర్యా మెట్టి	„	౧౩-౧౯
బియ్యము దోడ్డుని క్రొత్త మెట్టి,		౧-౪-౧౬
„ హానసరాలు క్రొత్తవి		౧౯-౧౮౪
„ కాళిహోడీలు	„	౧౬౫-౧౬
„కృష్ణసాంబారలుకొత్తవి	„	౧౬౫-౧౬
„రామసాగరాలుకొత్తవి	„	౧౮౫-౧౮౫౨
„ డిటో పాతి	„	౧౮౫-౧౮౫౨
„ పిహోడీలు కొత్త	„	౧౫-౨-౨
„ అముర్ సర్ సన్న బియ్యం		౩౬-౩౭
„ హైదరాబాదు సన్నబియ్యం		౩౪-౩౭

మీ శిరోజములను వృద్ధిచేయుటకు

కామినియా ఆయిల్ (రిజిష్టర్డు)

ఇదితప్పక బట్టతలను బాగు చేయును. వెంట్రుకలు రాలిపోవుటను, అకాలముగ నెరయుటను తప్పక నిలుపును. చుండును మాన్పి తలచర్మమును శుభ్రపరచి వెంట్రుకలను బాగుగ పెంచును. ఇంతేగాక దీని యొక్క సువాసన మనస్సునకు మిక్కిలి ఆహ్లాదమును కలిగించును. వెల సీసా 1 కి 1 రూపాయి. 3 సీసాలవెల రు. 2-10-0 ఖర్చులు ప్రత్యేకము. కోరినవారికి సాంపిల్ ఉచితము.

సువాసన ద్రవములలో రాజు

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)

ఇది సమ్మోహనము కలుగజేయు సువాసన నిచ్చునట్టి ప్రీతికరములగు కోమలకుసుమములనుండి తీయబడినది. అందువలన ఒకచుక్క ఉద్యాన వనమునందలి వేలకొలది అప్పుడేకోసిన పూలనుండి వచ్చు మనోల్లాసకరమైన సౌరభమును వెదజల్లును. పోస్టేజికొరకు 2అణాల పోస్టుబిల్లల పంపినచో సాంపిల్ ఉచితము.

¼ఔన్సు సీసా 1 కి రు. 1-4-0; ఒక డ్రాము సీసా 1 కి అణాలు 12.
వి. పి. చార్జీలు ప్రత్యేకము.

సోల్ ఏజంట్లు:—

ది ఆంగ్లోఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెని,
285, జుమ్మామస్జిదు. బొంబాయి 2

స్వతంత్రము— పొందుటకు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వతంత్రతపొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. జీతము లేక మంచికమీషను	4. శాశ్వతోద్యోగము
2. పరంపర వేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
3. ప్రావిడెంటుఫండు లాభములు	6. మీ జయమునకు కావలసిన అవసరము

మీ విజయము స్థిరము

ఏలననగా:—మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకునుగలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మికప్రమాదముల వలన లాభములుగలవు.
మానిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలుహాలీనాణెములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ.&జీ.
అష్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్
(మదరాసు)
బ్రాంచి: హానుమకొండ

పి. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్

కేరళ సబ్బులు

ఘనతకెక్కిన రాజప్రతినిధియొక్కయు, మదరాసు గవర్నరుయొక్కయు పోషకత్వమున బజారులోని హిందూదేశపు సబ్బుల కేరళసబ్బులు శ్రేష్ఠమైనవి. చందనసబ్బులవెల తగ్గినది.

హిందూదేశములో తయారగు మార్గో, నీమ్ సబ్బులకంటె వేపసబ్బు శ్రేష్ఠమైనది. ఇది పన్నెండు బిళ్లలు రూ. 2-4-0 వంతున అమ్మబడును.

ఏజంట్లు :—**యం. బి. సుబ్బారావు అండుసన్స్**
హనుమాన్ టేక్డి,
హైదరాబాదు [దక్కన్.]

GRAMOPHONE SHOWROOM JAMBAGH
B.G CHIMAL…

ఫోను రికార్డుల భవనము

అన్ని రకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్ద దొరకును. స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు.

బి. జి. చిమల్గి
జాంబాగు, హైద్రాబాదు దక్కన్.

ఆర్. ఆర్. గోపాల్
జనరల్ క్లాత్ మర్చంటు

జూబిలి ప్రదర్శనమునకు క్రొత్తస్టాకు వచ్చియున్నవి

ముందుకు ప్రభువుగారి సిల్వర్ జూబిలి టిక్కెట్లు లాభముపొందుడు. ప్రభువుగారి సిల్వర్ జూబిలి వాయిదా పడినందుకు 50 ప్రైజులను 100 ప్రైజులవరకు హెచ్చించినాము. మావద్ద 5-0-0రు బట్టలు కొన్నవారికి ఒక ప్రైజుటిక్కెటు యివ్వబడును. జిల్లాలవారు వి. పి. ద్వారా తెప్పించుకొని టిక్కెటులాభముపొందవచ్చును.

బ్రాంచి:
ఆబిద్ రోడ్
టెలిఫోన్ నెం 751

సదరు దుకాణము
పత్తర్ గట్టి.
టెలిఫోన్ నెం॥ 576

హెచ్. యస్. యల్. సి. పబ్లిక్ యగ్జామినేషన్
1936—37

అమ్మకమునకుతయారు! ఇపుడే వెలువడినది!

మంచి సహాయము!
మీ పరీక్షకు కావలసిన పుస్తక మిదియే
హెచ్. యస్. యల్. సి. విద్యార్థులకు
ఇది వరప్రసాదము

మాపుస్తకములకొని, తప్పక పరీక్షలో విజయము పొందుడు.

"An Exhaustive Guide"
to
G. H. Reeds Reading and English Practice
and
R. D. Blackmore's Lornadoone
WITH
Hints on Paraphrasing, Summarising, letter-writing, Essay-writing etc.
By
S. L. Pathy B. A.

వెల హాలీ ౧—౦—౦ మాత్రమే.

కావలసినవారు క్రిందివారికి వ్రాసుకొనవలెను
ప్రచురణకర్తలు
వెంకట్రామా అండుకో, యడ్యుకేషనల్ పబ్లిషర్సు
3993, మార్కెట్ స్ట్రీట్, సికింద్రాబాదు [దక్కన్]
మరియు ఇక్కడ పుస్తకములమ్ము వారందరివద్దను దొరకును.
త్వరపడుడు! లేనిచో ఆశాభంగము కాగలదు!!

బ్రిటిషు ఇండియావాసుల బాల్యవివాహములకు ఆశ్రమమైన నిజాంరాష్ట్ర సరిహద్దులు

ఆంధ్రమహాసభా స్థాయిసంఘ కార్యదర్శుల ప్రకటన

౧౯౨౯ సం॥ లో బ్రిటిషు ఇండియాలో బాల్యవివాహ నిషేధకశాసనము. శారదా శాసనము ప్రవేశపెట్టబడినది. దాని ప్రకారము ౧౪ సంవత్సరముల వయసు నిండని బాలికలను చేసిన పెండ్లిండ్లు నేరములుగా పరిగణింపబడి అట్టి వివాహములు చేసిన తలిదండ్రులు, పురోహితులు మధ్యవర్తులు మొదలగువారు శిక్షింపబడుచున్నారు.

ఇట్టిశాసనము అమలులోనికి వచ్చినతర్వాత కొంతకాలమునుండి బ్రిటిషిండియాలోని గృహస్థులు, వారికి సమీపమునను్న నిజాము రాష్ట్ర గ్రామములలోనికి కుటుంబసహితముగా వచ్చి యిచ్చట పెండ్లిండ్లు నిరభ్యంతరముగా చేసుకొని వెళ్లుచున్నారు. శారదా శాసన ప్రకారము నిజాము రాష్ట్రములో చేసిన పెండ్లిండ్లు నేరములు కావు. గావున నిజాంరాష్ట్రములో ఎంతచిన్న పిల్లలను పెండ్లి చేసినను ఎట్టియాటంకమును (సర్వత్రా) కలిగించరుగనుక ఇట్టివివాహములు [illegible] జరుగుచున్నవి. ఇంతేకాక [illegible] బ్రిటిషిండియాశాసనము [illegible] నిజాము రాష్ట్రములోని సరిహద్దు గ్రామములు [illegible] ఆశ్రయమై యున్నవి.

బెజవాడ (బ్రిటిషు ప్రాంతము) వారికి [illegible] సమీపస్థానములు, [illegible] పాలెము, [illegible] కొన్ని గ్రామములు. వీనిలో [illegible] పాలెము గ్రామము [illegible] ఆశ్రయము [illegible] మొదటి మొదటిది. [illegible] ౧౩౪౨ ఫసలీ నుండి ౧౩౪౫ ఫ.) లలో జరిగిన యిట్టి పెండ్లిండ్ల వివరములు ఈక్రింద కనుపరచబడుచున్నది:

ఫసలి	సంఖ్య	కులము	బాలికవయస్సు	ఎచటివారు
౧౩౪౨ ఫ.	౨	౨ బ్రాహ్మణ	౧౦—౧౨	కృష్ణా, గుంటూరు
౧౩౪౩ ఫ.	౬౭	౪౯ బ్రాహ్మణ ౧౩ కోమట్లు ౨ విశ్వబ్రాహ్మ ౩ తెలగ	౧౦—౧౩	డిటో
౧౩౪౪ ఫ.	౨౨౭	౧౪౭ బ్రాహ్మ ౪౭ కోమట్లు ౧౯ కమ్మ ౫ తెలగ ౪ విశ్వబ్రాహ్మ ౩ సాతాని ౧ రెడ్డి ౧ యాదవ	౯—౧౩	"
౧౩౪౫ ఫ. (౧౦ తేదీవరకు)	౧౨౨	౬౫ బ్రాహ్మ ౪౯ కోమట్లు ౨ విశ్వబ్రాహ్మ ౬ కమ్మ	౮—౧౩	నెల్లూరు

ముఖ్యముగా [illegible] సంవత్సరముల కాలములో మనరాష్ట్రములోని ఒక చిన్నగ్రామమున ౪౧౯ జరిగినవి. వీనిలో ౨౬౭ బ్రాహ్మణులవి. ౧౦౯ కోమట్లవి, ౨౫ కమ్మవారివి, ౮ విశ్వబ్రాహ్మణులవి, ౧ [illegible] ౧ యాదవులవి. బాలికలవయస్సు ౯ నుండి ౧౩ వరకుండెను. [illegible] [illegible] సంప్రదాయమును [illegible] ప్రహించవలయును.

[illegible] గలవు. పైలెక్కల ప్రకారము మొత్తము వివాహములలో నూటికి ౬౨ బ్రాహ్మణులవి. నూటికి ౨౬ కోమట్లవి యని తేలుచున్నది. కనుక నూటికి ౯౦ బాల్యవివాహములను [illegible] రెండు కులములవారే [illegible] [illegible] కలదు.

[illegible] ౧౩౪౫ ఫ. [illegible] బాలికలను [illegible] [illegible] చేయుచున్నవి.

ఈవివాహములు బ్రిటిషిండియా [illegible] గృహస్థుల పిల్లలవి. ఏక [illegible] రాష్ట్రములోని వివాహమయో నిర్ణయము [illegible] కనుక ఇక్కడ దీనిసంగతి చెప్పవలసినపనియేలేదు. ఇక్కడి అతిబాల్య వివాహపద్ధతికి ఉదాహరణముగా నల్లగొండజిల్లాలోని యొక్క వైశ్యబాలిక (ఈమెకు మూడేండ్లవయస్సున పెండ్లియైనది. ఐదేండ్లకు విధవరాలైనది.) యొక్క పటము దీని తో ప్రకటించుచున్నాము. ఈయంశములు నిజామురాష్ట్రాంధ్రులలో సనాతనులను వారి హృదయములను ఆకర్షించుగాక!

వితంతు బాలిక

ఈ బాలిక [illegible] [illegible] ([illegible]) [illegible] [illegible] ౧౩౪౫ ఫ.

ఉచితము!! ఉచితము!!

జీర్ణమైనదగ్గు, దమ్ముగను మా దవాఖానాలో మందు ఉచితముగా ఇవ్వబడును ప్రతి వ్యాధికిని చికిత్సానిమిత్తము సలహా సమయము ఉదయము ౭ గంటలనుండి ౧౧ గంటలు. సాయంత్రం ౪ గంటలనుండి ౭ గంటలవరకు.

దవాఖానా:—కవిరాజ, ఘాన్సీబజారు, హైదరాబాదుదక్కను

యిష్తెహార్

మజర్యె మహకమా సదామతు ఆబ్కారి మమాలికమహరూసా సర్కారుఆలీ తా॥ ౧ అమర్దాదు స౯ ౧౩౪౫ ఫసలి.

నిషా౯

౧౧౮౯౦

బఖిద్మతు షరీఫు జనాబు మీరుమజలిస్ సాహెబాన్ వారుసెషా మెగా వ మోతమదు సాహెబు యిస్టేటు ఉమురా వ నాజి మాౕనే సమస్తానాత్ వ జాగీరుదారుసాహెబాన్ వ ముక్తేదారు సాహెబాన్ మవుజా మత్తి మమాలికు మహరూసనర్కారుఆలీ.

బశిలుశిలా యిజారాయియేలాన్ మహకమాసాజా నిషాన్ (౧౧౮౯౦) తా॥ ౨౧ తీరు ౧౩౪౫ సాలు వ్రాయుటయేమనగా యీమహకమాకు జాగీరు యిలాకె ముస్తాజర్లచే తక్మీలుచేయబడిన కబూలియ్యతులను చూడవలసిన అవసరమువున్నది. కావున అసలుకబూలియ్యతులు ముస్తాజర్లచే తక్మీలుచేయబడినవి. మాహె అమర్దాదు స౯ ౧౩౪౫ సాలు వెళ్లలోగా యీ మహకమాకు పంపగలరు. సదరు కబూలియ్యతులు యెక్కడపోకుండునటులగాను రిజిస్ట్రీద్వారా న పంపవలయును. సదరు దస్తావేజులు ముద్దతులోగ రానియెడల జాగీరులయొక్క ముద్దతుముస్తాజరి స౯ ౧౩౪౫సాలు ఆఖరుకు ఖతం అయినట్లు తెలుసుకొనబడును.

పి ౨ జాగీరుయిలాకాలో సెంది యింతెజామునుగురించిన అంలాయొక్క ఫెహరిస్తు క్రిందచూపబడిన నమూనాలో వ్రాయించి పంపగలరు.

నెంబరు	జాగీరు	తాలూకా	మొహతుములాజముల పేరు	ఉద్యోగము తనఖా	ముఖ్త్యారీ - సర్కారీ సనదు తేదీ	ఆరోకేఫియతు	

మదక్ గారు

నాజిం ఆబ్కారి

"భార్యా రూపవతీ శత్రుః అను భావమును నిర్మూలించవలెను"

పరభార్యాపహారిపై హత్యా ప్రయత్నాభియోగము

ధనాధికారమదాంధులకు సెషన్సు జడ్జిగారి హెచ్చరిక

సచు అనునతడు నవాబుమగ్జ్ ఖాన్ అను వతని క్రింద వ్యవసాయము చేసికొని జీవించువాడు. అతనిభార్యను నూరజ్ అను నామెను ఆనవాబుసాహెబు ఒకసంవత్సరకాలము ఉంచుకొనెననియు, ౧౯౩౫ జూను ౨౫ వ తేదినాడు ఆయన దానితోగూడ తాజపూరుకు పోదలచి ఖేశని గ్రామములో రైలుబండి నెక్కబోవుచున్నపుడు, అదివరకే ఆ ప్రయాణ సమాచారము తెలిసిన సచ్చు ఒక స్నేహితుని తోడుగైకొని తనభార్యను విడిపించుకొనుటకై ప్లాటుఫారముపై వారలున్న చోటికిరాగా నవాబు మగ్జ్ ఖాన్ తుపాకిలో గుండ్లునింపి, దానిని వారలపై గురిపెట్టి "నాదగ్గఱకుగాని, ఆమెదగ్గఱకుగాని రావద్దని బెదరించెననియు. అందుపై సచ్చుయొక్క బంధువొకడు సచ్చును మరియొకసారి ప్రయత్నించుమనెను. గానిమరల సచ్చు ప్రయత్నించకముందే నవాబుసాహెబు ఆస్త్రీతోటి బండెక్క అస్త్రీని విడిపించుకొనవచ్చిన వారలపై తుపాకితో అనేక పర్యాయములు గుండ్లు ప్రేల్చగా వారలిరువురు క్రిందపడిరనియు, బండికదలుట కాలస్యమైనందున అదే బండిలో పోవుచుండిన ఒక పోలీసు సబిన్స్పెక్టరు, మరికొందరు గ్రామాధికారులు నవాబు సాహెబును పట్టుకొని తుపాకి నూడగుంజుకొని. గాయపడినవారలను తాండ్లో అలహాయర్ ఆసుపత్రిలో చికిత్సకై యుంచ మూడు నెలల కాలము చికిత్స జరిగెననియు. చెప్పి ప్రాసెక్యూటరు ఆనవాబుసాహెబుపై హత్యాప్రయత్నమను నేరమును మోపి న్యాయస్థానముతో విచారణకు బెట్టెను.

ఈ నేరము విచారణ హైద్రాబాదు (దక్కనుకోదు, సింధు) సెషన్సుజడ్జివద్ద జరిగినది. నిందితుడగు నవాబు తాను నేరముచేయ లేదనియు, ఎదిరిపక్షమువారలు నలుగురైదుగురు కలిసి కత్తులు కట్టెలు తీసికొని తనమీదికి వచ్చుటచే తాను ఆత్మ సంరక్షణకై వారలపై కాల్చక తప్పనయ్యెననియు జవాబుచెప్పెను

సెషన్సు జడ్జిగారు ఆజవాబును అంగీకరించక, నిందితునికి ౫ఏండ్ల కఠినకారాగారవాసమును రూ౫౦౦ల జుర్మానాను శిక్షవిధించుచు తమతీర్పులో క్రిందివిధముగ హెచ్చరిక జేసిరి "అతడు తన వ్యవసాయకునిభార్యను తీసికొనిపోవుచుండెను. అతని కాగ్రామములో నున్న హోదా అతడేమిజేసినను అడుగు దిక్కు ఉండదని నమ్మించినది. దూర గ్రామములలో దరిద్రుల భార్యలు, శరీరములు, ఆస్తి సురక్షితము కావను అభిప్రాయమును, రూపవతులగు భార్యలుగాని కుమార్తెలుగాని శత్రువులను భావమును వెంటనే నిర్మూలించవలెను. న్యాయము ఎదుట ధనిక దరిద్రభేదములుగాని హోదా భేదములుగాని లేవు. ఇట్టిపరిస్థితులలో ఈపనిని కావలెననిజేసిన నిరంకుశ సాహసకృత్యమని భావించుచున్నాను; ఏలనన, తుపాకి చేబూని నలుగురు తిరుగు స్టేషన్ ప్లాటుఫారముపై నిర్భయముగాఎవరిభార్యను తానుంచుకొనియుండెనో అతనిపైకాల్చినాడు." తుదకుపరిహారములో జుర్మానా వసూలైనచో దానినుండి రూ౩౦౦లు సచ్చుకు నష్టపరిహారముగ నివ్వవలసినదని జడ్జిగారు ఆజ్ఞనిచ్చిరి.

ఈతీర్పుపై నిందితుడు మురాఫా చేసికొనెను. మురాఫాను జుడిషియల్ కమిషనరగు జి డేవిస్ గారును, అసిస్టెంటు జుడిషియల్ కమిషనరగు సి.యం. లోబోగారును అధ్యక్షతవహించినకోర్టు బెంచి విచారణచేసి, సెషన్సు జడ్జి తీర్పును అంగీకరించి, మురాఫాను త్రోసివేసెను.

దీపమున కచ్చ తెనుగుపదము లేదా?

త్రిల్లిక దీపము

పై శీర్షికక్రింద శ్రీయుత మానేపల్లి నాగచంద్రశాస్త్రి గారు జూను ౧౦వ తేది ఆంధ్రపత్రికలో నిట్లువ్రాసిరి:-

31-5-36 తేదిని కొత్తపల్లిలో జరిగిన "తూర్పు గోదావరి, ఆంధ్రమహాసభా" ప్రారంభకులగు శ్రీ ఉమర్ అలీషాకవి ఎమ్. ఎల్. ఎ గారు ఆంధ్రపదమునుగూర్చి చర్చించుచు "ఈ రెండుజాతులు (బ్రాహ్మణ, క్షత్రియజాతులు) తెలుంగుదేశమునకు నవీనులు. వారు వచ్చుసరికి దీపము ఉంచుకొనుట తెలుగువారికి తెలియదు కనుకనే దీపమునకు అచ్చ తెలుగుపదము లేదు. కారవిమంటయని వాడుచుండిరి. అదిమాచిఅంధకారదేశమని పేరుంచినట్లున్నది." అని తెలిపినట్లు 4-6-36 తారీఖు ఆంధ్రపత్రికలో వెల్లడింపబడినది.

శ్రీ ఉమర్ అలీషాకవిగారు తెనుగుకవులు తెనుగునందు మిక్కిలి మన్ననకలిగి. అందు హెచ్చుగా ఉపన్యాసము లిచ్చుచుండుటయేకాక, హెచ్చుగా వ్రాయుచుందురు. అట్టి నానెయ్యురు" బ్రాహ్మణ క్షత్రియజాతులవారు తెనుగునాటికి వచ్చుసరికి "దీపములుంచుకొనుట తెలుగువారికి తెలియదు. కనుకనే దీపమున తెలుగుపదము లేదు." అని చెప్పిరనిన నేనునివ్వెఱగుపడితిని, వగచితిని. ఏమైన నేమి? వారికి ఇప్పటికి దీపమునకు అచ్చ తెనుగు నుడియగు "త్రిల్లిక" చెవినిపడలేదు తెనుగునుడులు సేకరించునప్పుడు నాకినుడి తెలియవచ్చినది. గుంటూరు జిల్లాలో ఈనుడివాడుకలో ఉన్నది. నానెయ్యులొకరు తామేదో గ్రంధములో అది చూచినట్లుకూడచెప్పిరి. కాని దానిపేరు మరచిపోయిరి. గుర్తున్న వారు తెలుపుదురు గాక!

నిరుడునవంబరు నెలలో వెల్లడించిన నా "హెచ్చరిక పచ్చలు" అను తెనుగువారికిచ్చిన కానుకలో "ఏనాటి చదువులే ఆనాటి వారికి మింటిత్రిల్లికలయి మెఱయగలవో!"

అని, త్రిల్లిక, వాడితిని శ్రీయుత ఉన్నవలక్ష్మినారాయణగారు వైశాఖమాసపు భారతిలో పడిన. తమ "బుడబుక్కల, జోస్యం" లో

"కారుమబ్బులు కమ్ముతుండవి
కనుగలిగి వర్తించురాజా
త్రిల్లిక మలిగిపోతేనీవు
దేబిరించిన లాభమేదో"

అని అదివాడినారు. ఇదిఆయిన ఉమరుఆలీషాకవిగారు చూచుటకటస్థింపలేదు. బ్ర. శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారితో "త్రిల్లిక" నుడినిగూర్చి నేను చెప్పగా తూర్పుగోదావరి జిల్లాలోకూడ అది వాడుకగుచున్నట్లు వారు తెలిపియున్నారు. శ్రీ ఉమరుఅలీషా కవిగారిని వైశాఖ భారతి చూడవలయుననియు, ఈనుడివిగూర్చి తమజిల్లాలో అరయవలయుననియు వేడుచున్నాను దీపమునకు అచ్చతెనుగు నుడి లేదనుకొను తెనుగువారందఱును తెనుగంత గొడ్డుపోలేదనియు, "త్రిల్లిక" అను నుడి ఉండుటయేకాక వాడుకలోగూడ నున్నదనియు తెలిసికొనదగునని కోరుచున్నాను.

విశాఖపట్టణము, తెనుగుగుడి ౬-౯-౩౬.

కావలెను.

టెలిగ్రాఫు మరియు స్టేషన్ మాస్టర్ తరగతులకు అభ్యర్థులు. ఆలవెన్సు రూ. ౨౫. యూనిఫారం. జప తేలేము. పని ముఖ్యము. నిబంధనలు ప్రవేశదరఖాస్తుఫారం రెండు అణాలుపంపినచో పంపబడును. డైరెక్టర్. రాయల్ టెలిగ్రాఫు అండ్ రైల్వేట్యూటిన్ కాలేజి, బొంబాయిగర.

విన వారిపై రాజాజ్ఞ యేమి? లేక వివాహాలయందు ఏమి పనియైన? అందుకని బారిస్టరీయుదా చెప్పవరి?

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H E H The Nizam's Dominions

వర్తకులకు

నిజాంరాష్ట్రము ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రుల లో మీవర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 18—6—1936 | No. 12

ఒక కులము వారు ఇంకొక కులము వారితో వివాహ సంబంధములను చేసికొనేయెడల అట్టి వర్ణాంతర వివాహములు చెల్లదగినవేయనియు సక్రమమైనవేయనియు నిర్ణయించుట కొరకు చిత్తుచట్టము అసెంబ్లీసభయందు ౧౯౩౫ సెప్టెంబరు మాసములో ప్రతిపాదింపబడెను ఈ చట్టమునుగూర్చి అభిప్రాయమును తెలిసికొనుటకై చట్టమును అందరికిని అందజేయవలసినదిగా తీర్మానింపబడెను ౧౯౩౬ జులై ౧౫ తేదీనాటికి ప్రజాభిప్రాయము తెలియజేయబడవలెను. చిత్తుచట్టములోని సెక్షనులు యీవరకే పత్రికలలో ప్రకటింపబడెను కాని ప్రస్తుత మీచట్టము విషయమై యీవ్యాసము వ్రాయబడినది కనుక సదరుచట్టమును తిరిగి అన్వయసౌలభ్యమునకై యీ దిగువ నుదాహరించుచున్నాను

"ఈ దిగువ చెప్పబడిన ప్రయోజనములకొరకై హిందువులలోని వివిధకులములవారు పరస్పరము వివాహములు చేసికొనేయెడల అట్టివానిని క్రమమైనవిగా శాసింపవలసిన యావశ్యకతకలిగినది గనుక యీ క్రిందివిధముగా శాసించడమైనది

(౧) ఈ చట్టమును హిందూవివాహ సక్రమత్వనిర్ణయ శాసనమని పిలువవగును

(౨) హిందువులలో వధూవరులిద్దరును ఒక్క కులమునకే చెందియుండలేదని కారణమున యే వివాహమున్ను చెల్లకూడదని వివాహము కూడాలదు హిందూ ధర్మశాస్త్రములో యిందుకు విరుద్ధముగా, ఏ ఆచారసంప్రదాయము చెప్పబడినప్పటికిని యేవిధమైన అన్వయము చేయబడినప్పటికిని దానితో నిమిత్తంలేకుండానే పైజెప్పిన నిర్ణయము వర్తించును

ఇదియే ఇప్పుడు అసెంబ్లీసభలో ప్రతిపాదింపబడిన చిత్తుచట్టము ౧౯౧౮ సం॥ లో యీ చట్టమునే శ్రీయుత వి జే పటేలుగారు అసెంబ్లీసభలో ప్రతిపాదించియుండిరి కాని దానిమీద వోట్లుతీసికొనబడుట కవకాశములేకుండ అది అప్పుడు అంతరించెను దానినే తూచాలు తప్పకుండానే పలికిరి అసెంబ్లీసభలో ప్రతిపాదించినది ఎందువల్లనంటే, పటేలుగారికి నాకంటె ఎక్కువ న్యాయశాస్త్రపరిజ్ఞానముకలదు అందువల్ల వారు రచించిన బిల్లును యథావిధంగానే నేను ప్రతిపాదించితిని నాకన్న సమర్థులైనవారు యీబిల్లులో ఏదైన సవరణలు చేయుట యుక్తమని తలంచేయెడల సూచింపగోరెదను సెలెక్టుకమిటీవారిచే యీబిల్లు పరిశీలింపబడునప్పుడుగాని, అటుపిమ్మట తిరిగి అసెంబ్లీసభలో దానిని మార్పు చర్చ జరుగునప్పుడుగాని అట్టిసవరణలను చేయవచ్చును

ప్రజాభిప్రాయము

ఈలోపుగా యీబిల్లునుగూర్చి ప్రజాప్రముఖులు తమ యభిప్రాయములను తెలియజేయవలసియున్నది ప్రజలు యీబిల్లునుగూర్చి చర్చించుటకు పూర్వము నా సంకల్పోద్దేశములను తెలిసికొనుట యుక్తము గనుక నేను వివరింపబూనుకొంటిని

హిందూ ధర్మశాస్త్రము కాలానుగుణ్యమైనది

వర్ణవిభేదములను చెక్కుచెదరకుండ అభేద్యముగా నుండవలెనని హిందూ ధర్మశాస్త్రములు నిర్ణయించియుండలేదు స్వవర్ణ వివాహ

వర్ణాంతర వివాహములు సక్రమములు

౧

వ్యాసకర్త

డాక్టర్ భగవాన్‌దాసుగారు

ములే జరుగవలెనని కట్టుదిట్టము కొంతకాలము వరకును ఇదివరలో శ్రేయస్కరముగా నుండినప్పటికిని, ఆకట్టుదిట్టము నిప్పుడు సడలించుటకే యీ చట్టము యత్నించుచున్నది స్వవర్ణస్వశాఖ వివాహములు ప్రస్తుతం చెడ్డవని నేను వాదింపను కాని మితిమీరిన కఠిన నియమము మాత్రము ఎప్పుడును పనికిరాదు

హిందూ మతాచారనిర్ణయములు మితిదప్పిన కఠిననియమములై దేశకాల సందర్భముల పాటింపక సంఘమున కొకపీడగా బాధించుచున్నవి ప్రయోజనశూన్యమైనవిగా నున్నవి ఒకప్పుడు వివిధవర్ణములవారు వేర్వేరువృత్తుల ననుసరించుటవల్ల సంఘము సర్వాంగసుందరముగా వికసించగలదని పెద్దలు ఉద్దేశించి కులభేదములను నిర్ణయించియుండిరి వివిధ వర్ణములవారందరును సంఘముయొక్క సమష్టిభావమును చెడకుండ పోషించుచు కొంతకాలమువరకును వర్తించుచుండిరి కాని కాలము గడచినపిదప హిందూసంఘములో చేరిన యీ చాతుర్వర్ణ్య ధర్మములకుగల అంగాంగీభావమును క్షీణించినది న్యూనతాధిక్యములును ఉచ్చ నీచభావములును అగ్రజులంత్యజులనెడి భావమును పుట్టినవి, అన్నివర్ణములవారును సరిసమానులమనెడి భావముతో హిందూ సంఘాభిమానము కలవారై సంఘాభ్యుదయమునే కోరుచు ప్రవర్తించిన కాలమందు నదులన్నియు సాగరములో సంగమించినట్లుండెను

కుటుంబమే సంఘమునకు ప్రాతిపదిక

"ఇతావా౯ ఏవ పురుషః
యజ్జాయాత్మా ప్రజేతివా"
(మనుస్మృతి)

"తండ్రి తల్లి బిడ్డ ముగ్గురునుకలిసి మానవసంఘమునందు ఒక్కటే ప్రాతిపదికస్వరూపముగా నేర్పడుచున్నారు"

మా హిందూ ధర్మతత్వము ననుసరించి కుటుంబమే సంఘమునకు ప్రాతిపదికస్వరూపముగా పరిగణింపబడినది కాని పాశ్చాత్య తత్వజ్ఞులు వ్యక్తినే మూలప్రమాణముగాను జాతీయతనే పరమావధిగాను పరిగణించిరి వ్యక్తిస్వాతంత్ర్య, వ్యక్తిలాభ ప్రయోజనములనే సంఘమునకు మూలాధారములుగా గ్రహించిరి జాతీయస్వాతంత్ర్య జాతీయోదయాభ్యుదయమునే పరమావధిగా గ్రహించిరి కాని హిందూధర్మసంప్రదాయము కుటుంబజీవనమే సంఘమునకు మూలాధారమని నిరూపించినది మానవకల్యాణమే సంఘ వికాసమునకు పరమావధి యని నిరూపించినది సంఘక్షేమమునకు కుటుంబజీవనముతో నిమిత్తములేకపోయెడల వ్యక్తిస్వాతంత్ర్య క్షేమాభ్యుదయమునే ప్రాతిపదిక ప్రధానాంశముగ ఆలోచింపవలసినదే యెడలను కుటుంబబాధ్యతలు వహింపని వ్యక్తి సంఘక్షేమాభివృద్ధికిగూడ బాధ్యుడై ప్రవర్తింపజాలడు బాధ్యుడై వ్యవహరించినను స్వలాభాపేక్షపరుడై వ్యవహరించును అతనికి లోకముతో అన్నసంబంధమేయుండును గాని, యావనసంబంధముండదు. సర్వ మానవకోటిని బంధించెడి ప్రాణసంబంధము వికసింపజాలదు

ఒకకులములోనివారు ఇంకొక కులమువారితో వివాహసంబంధములు చేసికొనుట తగదనెడి కఠిననియమము ఒకఆచారముగా ఏర్పడినప్పుడు సహేతుకమైన శాస్త్రీయమైన కారణములవల్లనే అవివేర్పడియుండెను కులవృత్తుల విభాగములు చెడకుండునిమిత్తమై అనువంశికమయిన సహజప్రవృత్తి వ్యాపారాభిరుచులను పోషించుటకై స్వవర్ణ వివాహములనే చేసికొనుచుండిరి కాని అట్టినియమము ఇప్పుడు అడుగుదాటకుండ అనుసరింపవలసిన ఆవశ్యకతలేదు కాని, కులభేదములవల్ల స్పర్ధలు పెరిగినవి సంఘము వికసించుటకు బదులు దుర్బలమగుచున్నది స్వవర్ణ వివాహములనే చేసికొనుచుండుటవల్ల సంతానము కూడ క్షీణించుచున్నది హిందూజాతి నానాటికి దుర్బలమగుచున్నది అల్పాయుష్కులు పుట్టిచచ్చుటయేగాని హిందూజాతి దినదిన ప్రవర్ధమానముగా సంపూర్ణ వికాసమును పొందుటలేదు భారతదేశములో కెల్ల ముఖ్యమైన హిందూజాతి దుర్బలమై నిర్వీర్యమగును తగినంత సంఖ్యాభివృద్ధి లేక కుంటుపడియుండుటవల్ల దేశములోని తదితరజాతులుగూడ తగిన అండలేక వెనుకపడినవగుచున్నవి భారతజాతిలో చేరిన అన్ని సంఘములవారును సంపూర్ణ వికాసమును పెంపును వహించినప్పుడే భారతజాతియంతయును ఉచ్చదశలోనికి రాగలదు అన్ని సంఘములవారికిని అభ్యుదయముగాని అధోగతిగాని సమష్టిగానే ప్రాప్తించవలసియున్నది ఒకరుచెడితే అందరును చెడినవారగుదురు ఒకరిమేలు అందరికిని వర్తించును భారతజాతి అంతయును సమష్టిగా వ్యవహరించవలసియున్నది ఈదేశంలోని మరోకమత సంఘములవారిలో హిందూసంఘమునందుకంటె జనసంఖ్యాభివృద్ధి ప్రమాణము హెచ్చుగా నున్నదని ఎవరైనను వాదింపవచ్చును! కాని, అంతమాత్రముచేత వారికి లభించిన ఉచ్చదశ ఏదియునులేదు వారుకూడ ప్రభువుల న్యాశయించుకొనియే జీవించుచున్నారు

హిందూసంఘ జన సంఖ్యాధిక్యము

హిందూసంఘములో తదితర మతసంఘములందుకంటె జనసంఖ్య హెచ్చుగానేయున్నదన్న వాదన కేవలము మిథ్య హిందూసంఘమునేడు ఏకముఖిగా లేనేలేదు అది శిథిలమైయున్నది వేర్వేరు కులములవారు పోరాడుకొనుచున్నారు రమారమి 3 వేల కులములుగను అంతశ్శాఖలుగను చీలిపోయియున్నది ఒకరితో ఇంకొకరికి పొత్తుకలియదు సంబంధబాంధవ్యములు కలియవు హిందూసంఘమంతయును నేడు చిలికలు వాలికలుగా చినిగిపోయిన చింపిరి గుడ్డపేలికల కుప్పవలెనున్నదే గాని ఏకాండమైన వస్త్రముగా లేదు ఇట్టివర్ణవిభేదభావమునుచూచి విదేశీయులందరును పకపక నవ్వక మానరు

ఇట్టివిధ్వస్తసంఘమును పురస్కృతము చేయుటకు మనము వెంటనే శ్రద్ధవహింపనియెడల హిందూసంఘస్మృతి అచిరకాలములోనే నస్తమించును హిందువులనబడువారు ఆపేరుతో కొందరు ఎప్పటికైనను మిగిలియుండగలరు కాని, హిందూసంఘము ప్రతిష్ఠించిన విజ్ఞానవికాసమున్ను ఆధ్యాత్మిక, ధర్మసూత్రములు, సాంఘిక ధర్మనిర్ణయములును చాలవరకు నిలువ నీడలేక ఎండన చెరువులోని చేపవలె నశించిపోవును. మానవలోకమునకంతయును అది యొక తీరని కష్టము ప్రాప్తించును

[ఆంధ్ర]

ద్వితీయ మున్నూరు మహాసభ

బొంబాయి కులనాయకులు వచ్చుట

[స్వకీయ విలేఖరి]

సికింద్రాబాదు ౯-౬-౧౯౩౬

ద్వితీయ నిజాంరాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అత్యంత విజయవంతముగా నుండుననుటలో సందేహములేదు బొంబాయి, పూనా నగరములలోని కులసోదరులు చాల ఉన్నతపదవులందున్నారు వారిలో చాలమంది వచ్చుటకై సంసిద్ధపడి తమ అభిలాషను ఆహ్వానసంఘమువారికి తెలిపియున్నారు

శ్రీ ఎల్ ఎం పత్తూరుగారు పూనా నగరమునుండి సభకై వచ్చుచున్నారు, సికింద్రాబాదులో తమ స్నేహితులవద్ద బసచేయనున్నారు

శ్రీ డాక్టర్ భూప్రసథగారున్ను, వారివెంబడి మరి ఔ గురు ప్రముఖులును వచ్చుటకై తమ యంగీకారమును తెలిపియున్నారు వారికై ప్రత్యేకములగు ఏర్పాటులు కావింపబడుచున్నవి

యస్ యస్ పర్వాగాయకూడరానున్నారు పీ ఒ అయినంతవరకు తప్పక వత్తుమని వాగ్దానము చేసియున్నారు

ఈవిషయములు కులసోదరులకు చాలప్రోత్సాహము కలిగించుచున్నవి

ఆహ్వాన సంఘమువారు సౌలభ్యముగా మంచిమంచి ఏర్పాటులు చేయుటకై కృషిచేయుచున్నారు

స్వచ్ఛంద సేవకులుగా చేరుటకు సుమారు ౧౦౦ మంది యువకులు సిద్ధమైయున్నారు

Printed nd Published by B Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Editor K Balakrishna Reddy